# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జ జనం జన శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 338, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -11 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## చైనా తప్ప మిగతా దేశాలకు ఊరటనిచ్చే ప్రకటన చేసిన ట్రంప్



అమెరికా 104 శాతం పన్నులకు ప్రతిగా 84 శాతం పన్నులు విధించిన చైనా

చైనాపై 104 శాతం పన్నును 125 శాతానికి పెంచినట్టు ట్రంప్ ప్రకటన

ఇతర దేశాలపై 90 రోజులుపాటు అధిక పన్నులు నిలిపివేస్తున్నట్టు చెప్పిన ట్రంప్

2లో

## అమెరికా ఎఫెక్ట్... ఇండియాతో సంబంధాలు పెంచుకునేందుకు రెడీ అన్న జిన్ పింగ్



చైనాపై భారీ టారిఫ్ లు విధించిన డొనాల్డ్ ట్రంప్

భారత్ కు దగ్గరయ్యేందుకు రెడీ అవుతున్న చైనా

భారత్ తో కలిసి పని చేసేందుకు సిద్ధమన్న జిన్ పింగ్

2లో

## అమెరికా మరో సంచలన నిర్ణయం..

సోషల్ మీడియాలో అలాంటి పోస్టులు పెట్టినా నో వీసా!




వలసల విషయంలో ఉక్కుపాదం మోపుతున్న అమెరికా

వలసదారుల విషయంలో కఠిన నిబంధనలను అమలు చేస్తున్న వైనం

సోషల్ మీడియా వేదికగా జాతి వ్యతిరేక పోస్టులు పెట్టినట్టు తేలితే నో వీసా, గ్రీన్‌కార్డ్

# పన్ను ఎగవేతలకు ఏఐతో చెక్ పెట్టండి..

### జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలి





అమరావతి: రాష్ట్రంలో సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయ మార్గాలు పెంచుకోవాలన్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువుగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు

2లో

- 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు వసూలు
- రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలి
- రాష్ట్రంలో సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయ మార్గాలు పెంచుకోవాలి
- రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి కనిపించింది
- మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువుగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలి

## జిల్లా ఎస్పీ మహిళ అనే విచక్షణ కూడా లేకుండా జగన్ మాట్లాడారు

- పోలీసుల బట్టలు ఊడదీస్తానని జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన పురందేశ్వరి
- పోలీసు వ్యవస్థలో 5 వేల మంది మహిళలు ఉన్నారనే విషయాన్ని జగన్ గుర్తించాలని వ్యాఖ్య
- జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్



అమరావతి: రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి పర్యటనలో పోలీసులపై వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసులను గుడ్డలు ఊడదీయిస్తానని జగన్ మిగతా..2లో

## యంగ్ ఇండియా స్కూల్ నా బ్రాండ్

ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచాం

ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్

సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలి

దేశంలో ఉన్న గొప్ప వర్సిటీలు నెహ్రూ స్థాపించినవే




హైదరాబాద్: తెలంగాణలో పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని తెలిపారు. ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది తమ బ్రాండ్ అని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని స్పష్టం చేశారు. మిగతా..2లో

## ప్రధాని మోదీ దక్షిణాది పైన ప్రత్యేకంగా గురి

### పురందేశ్వరికి కొత్త బాధ్యతలు

- ఏపీ కేంద్రంగా మోదీ మార్క్ రాజకీయం..!!
- రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కొత్త వ్యూహాలు అమలు



అమరావతి: ఏపీలో రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. కూటమిలో మూడు పార్టీలు భాగస్వాములుగా కొనసా గుతూనే.. సొంతగా బలం పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. వరుసగా మూడో సారి కేంద్రం లో అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ ఈ సారి దక్షిణాది పైన ప్రత్యేకంగా గురి పెట్టారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. అందులో భాగంగా తాజాగా తెలుగు వ్యక్తి కి పార్టీ జాతీయ అధ్యక్ష పదవి ఇచ్చే ఆలోచన చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మిగతా..2లో



2లో

## మమతా బెనర్జీకి కోర్టు ధిక్కార నోటీసు..

- సుప్రీం తీర్పుపై బహిరంగ వ్యాఖ్యలు
- స్వచ్ఛంద సంస్థ 'ఆత్మదీప్' తరపున న్యాయవాది సిద్ధార్థ్ దత్తా ఈ నోటీసులు జారీ
- 26,000 మంది టీచర్ల నియమకాల రద్దును మమతా బెనర్జీ ఇటీవల సవాలు చేస్తూ సంచలన వ్యాఖ్యలు

## ఆయన ఉపముఖ్యమంత్రి కావడం ఏపీ ప్రజల దురదృష్టం

పవన్ కల్యాణ్ సీరియస్ పొలిటీషియన్ కాదు

వైసీపీ తప్ప అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్నారు

పవన్ కల్యాణ్ పై ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు..!



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. దురదృష్టవశాత్తూ ఆయన ఏపీకి ఉపముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. ఏపీలో వైసీపీతో మినహా అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు. పవన్ నిజానికి మిగతా..2లో




## పాత వాహనాలకూ హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్

- సెప్టెంబరు 30లోగా బిగించుకోవాల్సిందే
- లేదంటే బీమా సహా అన్ని సేవలూ బంద్
- కేసులూ నమోదు చేస్తారు

2లో

## ప్రతి చర్యకు ప్రతి చర్య తప్పక ఉంటుంది

- చంద్రబాబు బంతిని ఎంత గట్టిగా కొడితే.. అంతే వేగంతో అది పైకి లేస్తుంది
- రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం తో దారుణమైన పరిస్థితులు
- ప్రశ్నించే స్వరం ఉండకూడదనే భయానక వాతావరణం సృష్టిస్తున్నారు
- సంఖ్యాబలం లేకపోయినా అన్ని పదవులు తమకే కావాలని చంద్రబాబు నాయుడు అధికార అహంకారం చూపుతున్నారు

### ఒక పోలీసు ఈ మాదిరిగా చేయాల్సిన అవసరం ఏముంది?




గుంటూరు: కూటమి పాలనలో రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం తో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయని.. ప్రశ్నించే స్వరం ఉండకూడదనే భయానక వాతావరణం సృష్టిస్తున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. అయితే ప్రతి చర్యకు ప్రతి చర్య తప్పక ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారాయన. గురువారం ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో జరిగిన సమావేశంలో వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి. సంఖ్యాబలం లేకపోయినా అన్ని పదవులు తమకే కావాలని చంద్రబాబు నాయుడు అధికార అహంకారం చూపుతున్నారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికలు మొన్ననే 57 చోట్ల జరిగాయి. గెలిచే వాతావరణం లేక 7 చోట్ల ఎన్నికలను చంద్రబాబు వాయిదా వేయించారు. మిగతా..2లో

## 11, 12 తేదీల్లో ఏలూరు, కడప జిల్లాల్లో చంద్రబాబు పర్యటన...

11వ తేదీ ఉదయం ఆగిరిపల్లి మండలంలో చంద్రబాబు పర్యటన

వడ్లమాను గ్రామంలో బీసీ వర్గాలతో సమావేశం అనంతరం

ప్రజావేదికలో పాల్గొని ప్రసంగించనున్న చంద్రబాబు

రాత్రికి కడప ఒంటిమిట్టలోని సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 11, 12 తేదీల్లో ఏలూరు, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ జిల్లాల పర్యటనకు సంబంధించి సీఎంఓ షెడ్యూల్‌ను ఖరారు చేసింది. చంద్రబాబు తన పర్యటనలో భాగంగా ఈ నెల 11వ తేదీ శుక్రవారం ఉదయం పది గంటలకు ఉండవల్లిలోని నివాసం నుంచి హెలికాప్టర్‌లో మిగతా..2లో

### చైనా తప్ప మిగతా దేశాలకు
# ఊరటనిచ్చే ప్రకటన చేసిన ట్రంప్

ఢిల్లీ: చైనాతో టారిఫ్ వార్ కొనసాగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు కీలక ప్రకటనలు చేశారు. చైనా మినహా మిగిలిన దేశాలకు సుంకాల నుంచి ఊరట కల్పించారు. చైనాపై అమెరికా 104 శాతం పన్ను విధించింది. ప్రతిగా చైనా కూడా అమెరికా దిగుమతులపై 34 శాతంగా ఉన్న పన్నును 84 శాతానికి పెంచింది. దీంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రస్థాయికి చేరుకుంది. అమెరికా ఉత్పత్తులపై చైనా సుంకాల పెంపును తీవ్రంగా పరిగణించిన ట్రంప్ చైనా ఉత్పత్తులపై ఉన్న 104 శాతం పన్నును 125 శాతానికి పెంచినట్టు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' ద్వారా వెల్లడించారు. ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుందని ప్రకటించారు. అమెరికా సహా ఇతర దేశాలను దోచుకొనే రోజులు ఇకపై ఉండవని, అది ఆమోదయోగ్యం కాదని చైనా సమీప భవిష్యత్తులోనే గ్రహిస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. అలాగే, టారిఫ్ గాయాల నుంచి ఇతర దేశాలకు ఉపశమనం కల్పిస్తూ 90 రోజుల పాటు సుంకాలను నిలిపివేస్తున్నట్టు ప్రకటించారు. అయితే, సార్వత్రిక రేటు 10 శాతం పన్నులు మాత్రం కొనసాగుతాయని తెలిపారు. ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుందని చెప్పారు.

### అమెరికా ఎఫెక్ట్... ఇండియాతో సంబంధాలు
# పెంచుకునేందుకు రెడీ అన్న జిన్ పింగ్

ఢిల్లీ: పొరుగుదేశం చైనాతో భారత్ కు ఎప్పుడూ వివాదం కొనసాగుతూనే ఉంటుంది. పాకిస్థాన్ కు అండగా ఉంటూ భారత్ ను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలను చైనా చేస్తుంటుంది. సరిహద్దుల్లో ఎప్పుడూ ఉద్రిక్తతలను పెంచి పోషిస్తుంటుంది. అయితే, ఇప్పుడు విధిలేని పరిస్థితుల్లో చైనా తన స్టాండ్ ను మార్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికి కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. చైనాపై ట్రంప్ ఊహించని విధంగా ఏకంగా 125 శాతం ప్రతీకార సుంకాలను విధించారు. దీంతో, చైనాకు భారీ షాక్ తగిలింది. చైనా విధానాలను మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇండియాతో వ్యూహాత్మక సంబంధాలను పెంచుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ సంచలన ప్రకటన చేశారు. బీజింగ్ లో జరిగిన ఉన్నతస్థాయి కేంద్ర కమిటీ సమావేశంలో జిన్ పింగ్ మాట్లాడుతూ... భారత్ తో అభిప్రాయ భేదాలను తగ్గించుకుని, సరఫరా వ్యవస్థలను పెంపొందించుకునేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. భారత్ తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇరు దేశాల మధ్య ఒక మంచి ఉమ్మడి సమాజాన్ని నిర్మిస్తామని చెప్పారు. జిన్ పింగ్ వ్యాఖ్యలపై భారత్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# అమెరికా మరో సంచలన నిర్ణయం..

అమెరికా: డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి కీలక నిర్ణయాలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ప్రధానంగా వలసల విషయంలో ఆయన ఉక్కుపాదం మోపుతున్నారు. వలసదారుల విషయంలో కఠిన నిబంధనలను అమలు చేస్తున్న యూఎస్ ప్రభుత్వం తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకుంది. సోషల్ మీడియా వేదికగా జాతి వ్యతిరేక పోస్టులు పెట్టినట్టు తేలితే అలాంటి వారికి వీసాలు, గ్రీన్‌కార్డ్ మంజూరు చేయబోమని అమెరికా అధికారులు వెల్లడించారు. విద్యార్థి వీసాలు మొదలుకొని గ్రీన్‌కార్డ్స్ దరఖాస్తుదారుల వరకు అందరి సోషల్ మీడియా అకౌంట్లపై నిఘా ఉంచడం జరుగుతుందని యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ తెలిపింది. అగ్రరాజ్యానికి వచ్చి యూదు వ్యతిరేక హింస, ఉగ్రవాదాన్ని సమర్థించవచ్చని భావించే ఎవరైనా మరోసారి ఆలోచించాలని హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టీ నొయెమ్ స్పష్టం చేశారు. ఇలా తప్పుడు పోస్టులు పెట్టిన 300 మందికి గత నెలలో వీసాలు క్యాన్సిల్ చేసినట్లు విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో వెల్లడించారు. అమెరికా పౌరులు కానివారికి అమెరికన్లకు ఉన్నంత హక్కులు లేవన్నారు. వీసాల జారీ లేదా తిరస్కరణ అనేది న్యాయమూర్తుల అభీష్టానుసారం కాదని, తమ అభీష్టం మేరకు ఉంటుందని రూబియో స్పష్టం చేశారు. ఇక ఉగ్రవాద సంస్థలుగా అమెరికా వర్గీకరించిన హమాస్, పాలస్తీనియన్ ఇస్లామిక్ జిహాద్, లెబనాన్ హెజ్‌బొల్లా, యెమెన్ హూతీల వంటి గ్రూపులకు మద్దతు ఇస్తే.. వాటిని యూదు వ్యతిరేక చర్యలుగా భావిస్తామని అమెరికా తెలిపింది. అలాంటి ఉగ్రకార్యకలాపాలను ప్రచారం చేసినా... వాటి గురించి సోషల్ మీడియాలో అనుకూలంగా పోస్టులు పెట్టినా తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

# మమతా బెనర్జీకి కోర్టు ధిక్కార నోటీసు..

కోల్‌కతా: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చిక్కుల్లో పడ్డారు. రాష్ట్ర స్కూల్ సర్వీస్ కమిషన్ రిక్రూట్‌మెంట్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బహిరంగంగా విమర్శించడంపై ఆమెకు కోర్టు ధిక్కార నోటీసు జారీ అయింది. స్వచ్ఛంద సంస్థ 'ఆత్మదీప్' తరపున న్యాయవాది సిద్ధార్థ్ దత్తా ఈ నోటీసులు జారీ చేశారు. ఎస్-ఎస్‌సీ రిక్రూట్‌మెంట్‌లో అవకతవకలు జరిగాయంటూ 26,000 మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఏప్రిల్ 3న సుప్రీంకోర్టు సమర్థించింది.

సుప్రీం తీర్పుపై బహిరంగ వ్యాఖ్యలు

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఏప్రిల్ 8న బహిరంగంగా మమతాబెనర్జీ తప్పుపట్టడం అత్యున్నత న్యాయస్థానానికి ఉన్న అథారిటీని బలహీనపరచడమేనంటూ ఆమెకు పంపిన నోటీసులో స్వచ్ఛంద సంస్థ పేర్కొంది. సుప్రీంకోర్టుకున్న అధికారాలను ఉద్దేశ్యపూర్వకంగా ధిక్కరించినట్టు స్పష్టమవుతోందని, తీర్పును వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని ప్రోత్సహించే విధంగా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయని ఈ నోటీసు పేర్కొంది. కాగా, 26,000 మంది టీచర్ల నియమకాల రద్దును మమతా బెనర్జీ ఇటీవల సవాలు చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఎవరి ఉద్యోగమైనా ఊడబెరికే హక్కు ఎవరికుంటుంది? ఎవరికీ ఉండదు. మా ప్లాన్ 'ఏ' రెడీగా ఉంది, బి,సి,డి,ఈ కూడా రెడీగా ఉంది. ఈ మాట అన్నందుకు నన్ను జైలులో పెట్టొచ్చు. అయినా ఖాతరు చేయను" అని మమతా బెనర్జీ అన్నారు. కోర్టు నిర్ణయం వెనుక "కుట్ర" ఉందని కూడా ఆరోపించారు. విద్యావ్యవస్థను నాశనం చేయడమే లక్ష్యమని, అర్హులైన టీచర్లను దొంగలు, అనర్హులుగా ముద్రవేసే ప్రయత్నం జరుగుతోందని అన్నారు.

# పాత వాహనాలకూ హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్




హైదరాబాద్: పాత వాహనాన్ని ఉపయోగిస్తున్నారా? అది 2019 ఏప్రిల్ 1వ తేదీకి ముందు తయారైందా? అయితే.. దానికి హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ (హెచ్ఎస్ఆర్‌పీ) బిగించుకోవాల్సిందే. ద్విచక్ర వాహనం నుంచి నాలుగు చక్రాల బండ్ల వరకు ఏవైనా సరే ఇకపై ఈ నంబర్ ప్లేట్‌ను తప్పనిసరిగా అమర్చుకోవాల్సిందే. దీనికి రవాణాశాఖ సెప్టెంబరు 30వ తేదీని గడువుగా నిర్ణయించింది. ఈ మేరకు మార్గదర్శకాలతో బుధవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. వాహన రకాన్ని బట్టి నంబర్ ప్లేట్‌కు కనిష్ఠంగా రూ.320.. గరిష్ఠంగా రూ.800గా ఛార్జీలను ఖరారు చేసింది. నకిలీ నంబర్ ప్లేట్లకు అడ్డుకట్ట వేయడం, దొంగతనాలను అరికట్టడం, వాహనాలు రహదారి భద్రత లక్ష్యంగా.. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో రవాణాశాఖ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 2019 ఏప్రిల్ 1వ తేదీ నుంచి తయారైన వాహనాలకు హెచ్ఎస్ఆర్‌పీ నంబర్ ప్లేట్ నిబంధన ఇప్పటికే అమలవుతోంది. ఇప్పుడు పాత వాహనాలకూ దీన్ని తప్పనిసరి చేశారు.

వాహన యజమానిదే బాధ్యత

పాత వాహనాలకు కొత్తనంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత వాహన యజమానిదే అని రవాణాశాఖ తెలిపింది. అది లేని వాహనాలను అమ్మాలన్నా.. కొనాలన్నా రవాణా కార్యాలయంలో పేరు మార్చుకోవడం సాధ్యం కాదు. వాహన బీమా, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటివి కూడా జారీ చేయరు. గడువు తర్వాత హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే వాహనాలపై కేసులు నమోదు చేస్తారు. వాహన తయారీ సంస్థలు తమ డీలర్ల వద్ద హెచ్ఎస్ఆర్‌పీ బిగించే సదుపాయాన్ని కల్పించాలి. ఈ సమాచారం, నంబర్ ప్లేట్ ధరలు డీలర్ల దగ్గర కనిపించేలా ప్రదర్శించాలి. వాహనదారు ఇంటికే వెళ్లి నంబర్ ప్లేట్ బిగిస్తే అదనంగా రుసుం తీసుకోవచ్చు.వాహనదారులు ఈ ప్లేట్ కోసం www.siam.in వెబ్‌సైట్‌లో ..వాహన వివరాలు నమోదు చేసి బుక్ చేసుకోవాలి. కొత్త ప్లేట్ బిగించాక ఆ ఫొటోను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి.

### జిల్లా ఎస్పీ మహిళ అనే విచక్షణ కూడా లేకుండా
# జగన్ మాట్లాడారు

మొదటి పేజి తరువాయి



పోలీసులను గుడ్డలు ఊడదీయిస్తానని జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ వ్యాఖ్యలను ఏపీ పోలీసుల అధికారుల సంఘం కూడా తప్పుబట్టింది. జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. మరోవైపు జగన్ వ్యాఖ్యలపై ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి విమర్శలు గుప్పించారు. నాలుగో సింహంగా పరిగణించే పోలీసులను బట్టలూడదీసి కొడతానంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని చెప్పారు. పోలీసులపై జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆమె అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మహిళ అనే విచక్షణ కూడా లేకుండా జగన్ మాట్లాడారని మండిపడ్డారు. పోలీసు వ్యవస్థలో దాదాపు 5 వేల మంది మహిళలు ఉన్నారనే విషయాన్ని జగన్ గుర్తించాలని చెప్పారు. పోలీసులందరినీ కించపరిచేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. పోలీసు వ్యవస్థకి జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# ప్రధాని మోదీ దక్షిణాది పైన ప్రత్యేకంగా గురి

మొదటి పేజి తరువాయి





అందులో భాగంగా తాజాగా తెలుగు వ్యక్తి కి పార్టీ జాతీయ అధ్యక్ష పదవి ఇచ్చే ఆలోచన చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరో వైపు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి పదవి విషయంలోనూ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

మోదీ మార్క్ నిర్ణయాలు

ప్రధాని మోదీ మిషన్ -2029 ప్రారంభించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఈ సారి మెజార్టీ సీట్లు సాధించాలని లక్ష్యంగా ఫిక్స్ అయ్యారు. అందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకం పైన నిర్ణయానికి వచ్చినా.. పార్టీ జాతీయ అధ్యక్షుడు పదవి విషయంలో ఆచి తూచి వ్యవహరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తికే పార్టీ జాతీయాధ్యక్ష పదవి దక్కుతుందని చెబుతున్నారు. ఇప్పటికే తెలంగాణ నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి పేరు ప్రస్తావనకు రాగా, మంత్రిగా కొనసాగేందుకే ఆయన మొగ్గు చూపినట్లు సమాచారం. దీంతో, ఇప్పుడు ఏపీ నుంచి ఇద్దరి పేర్లు పరిశీలనలో ఉన్నాయి.

ఏపీ కేంద్రంగా రాజకీయం

బీజేపీ అధ్యక్ష పదవి విషయంలో ఈ సారి ఆరెస్సెస్ నేపథ్యం క్రియాశీలకం కానుంది. పార్టీ అధ్యక్ష పదవి విషయంలో మహిళకు ఇవ్వాలనే ఆలోచన సైతం చర్చకు వచ్చినట్లు సమాచారం. అయితే, మహిళకు బీజేపీ పగ్గాలు దక్కుతాయా అనే చర్చ పార్టీలో కొనసాగుతోంది. ఇప్పుడు ఈ అంశమే ఢిల్లీ కేంద్రంగా సంచలనంగా మారింది. ఇదే సమయంలో జాతీయ అధ్యక్షుడితో పాటుగా లోక్ సభ లో డిప్యూటీ స్పీకర్ పదవి పైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. తొలుత ఈ పదవి మిత్రపక్షాలకు ఇవ్వాలని భావించారు. అయితే, జాతీయ స్థాయిలో మారుతున్న సమీకరణాలతో దక్షిణాది నుంచి తమ పార్టీకి చెందిన వారికే డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. వచ్చే వారం ఈ మేరకు నిర్ణయం జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

### పురందేశ్వరికి కొత్త బాధ్యతలు

ఇక, ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా ఉన్న పురందేశ్వరికి ప్రమోషన్ దక్కనున్నట్లు పార్టీ ముఖ్య నేతల సమాచారం. రాష్ట్ర అధ్యక్ష పదవి విషయంలో సామాజిక సమీకరణాలను పార్టీ పరిశీలన చేస్తోంది. అందులో భాగంగా పురందేశ్వరిని మార్చాలని నిర్ణయిస్తే లోక్ సభ డిప్యూటీ స్పీకర్ పదవి ఖాయం కానున్నట్లు భావిస్తున్నారు. హిందీ, ఇంగ్లీష భాషల్లో ప్రావీణ్యం.. పార్లమెంట్ వ్యవహారాల పైన ఉన్న అనుభవంతో పురందేశ్వరికి డిప్యూటీ స్పీకర్ పదవి ఇస్తారని ఢిల్లీ ముఖ్య నేతల్లో తాజాగా చర్చ మొదలైంది. ఏపీలో సొంతంగా ఎదిగేందుకు ఇదే సరైన సమయంగా భావిస్తున్న ప్రధాని మోదీ అటు కేంద్రం నుంచి రాష్ట్రానికి తోడ్పాటు అందిస్తూనే.. ఏపీలోని ప్రస్తుత రాజకీయ పరిణా మాలను తమకు అనుకూలంగా మలచుకునే వ్యూహాలు అమలు చేస్తున్నారు. అందులో భాగంగా ఏపీ కేంద్రంగా వచ్చే వారం కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం కనిపిస్తోంది.

# యంగ్ ఇండియా స్కూల్ నా బ్రాండ్



హైదరాబాద్: తెలంగాణలో పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని తెలిపారు. ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది తమ బ్రాండ్ అని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో ఆయన యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. పోలీసు శాఖపై మాకు స్పష్టమైన ఆలోచన ఉంది. దేశంలో ఉన్న గొప్ప వర్సిటీలు నెహ్రూ స్థాపించినవే. 16 నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది. కేజీ టు పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు. యంగ్ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలి. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి. ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారు. ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం అంటే వైఎస్సార్ గుర్తుకువస్తారు. కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు. యంగ్ ఇండియా స్కూల్ నా బ్రాండ్. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్ గా నియమించుకున్నాం. ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉంది. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచాం. పోలీసు స్కూల్ విషయంలో రాజకీయం లేదు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా



యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నాం. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుంది. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి.. ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది' అంటూ కామెంట్స్ చేశారు.

# ప్రతి చర్యకు ప్రతి చర్య తప్పక ఉంటుంది

మొదటి పేజి తరువాయి




గెలిచే వాతావరణం లేక 7 చోట్ల ఎన్నికలను చంద్రబాబు వాయిదా వేయించారు. 50 చోట్ల ఎన్నిక జరిగితే 39 చోట్ల వైఎస్సార్‌సీపీనే గెలిచింది. పార్టీ శ్రేణులు, నాయకులు తెగింపుతో గట్టిగా నిలబడి విజయం సాధించారు. చంద్రబాబు నాయుడు మన పార్టీ కేడర్‌ను ఏమీ చేయలేకపోయారు. అప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ స్వీప్ చేసింది. అలాంటి చోట్ల బలం లేకపోయినా చంద్రబాబు అధికార అహంకారం చూపారు. పోలీసులను వాచ్‌మెన్లకంటే ఘోరంగా వాడుకున్నారు. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికలో 10కి 9 చోట్ల గెలిచాం. మరి అక్కడ గెలవాల్సింది వైఎస్సార్‌సీపీ కదా?. అక్కడ ఎన్నికను తారుమారు చేయడానికి ప్రయత్నించారు. కోర్టు ఆదేశాలతో ఎంపీటీసీలకు భద్రత ఇవ్వాల్సింది పోయి, పోలీసులే ఎంపీటీసీలను బెదిరించే కార్యక్రమాలు చేశారు. రామగిరి ఎస్సై ఎంపీటీసీల వాహనం ఎక్కాడు. వీడియో కాల్‌లో ఎమ్మెల్యేతోనూ, ఎమ్మెల్యే కుమారుడితోనూ బెదిరించారు. టీడీపీకి అనుకూలంగా ఓటేయమని బెదిరించారు. మన పార్టీ ఎంపీటీసీలు ఎన్నిక సమయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వేరే మండల కేంద్రానికి తీసుకెళ్లి బైండోవర్ చేసే కార్యక్రమం చేశారు. దీనికి వ్యతిరేకంగా ధర్నాచేస్తే మన పార్టీ జిల్లా అధ్యక్షురాలి మీద, ఇన్‌ఛార్జిమీద కేసులు పెట్టారు. దీని తర్వాత మన పార్టీ తరఫున యాక్టివ్‌గా ఉన్న లింగమయ్యను హత్యచేశారు. ఈ మాదిరిగా చేయాల్సిన అవసరం ఏముంది? అని జగన్ ప్రశ్నించారు. ప్రజలు ప్రశ్నిస్తారని చంద్రబాబుగారు, ఆయన పార్టీ దారుణాలకు దిగుతోంది. ప్రశ్నించే స్వరం ఉండకూడదని రాష్ట్రవ్యాప్తంగా భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. కానీ, ప్రతి చర్యకు, ప్రతి చర్య ఉంటుంది. చంద్రబాబు బంతిని ఎంత గట్టిగా కొడితే.. అంతే వేగంతో అది పైకి లేస్తుంది. ప్రజలకు మంచి చేయడమే ప్రజాస్వామ్యం. అధికారం ఉందని దురహంకారంతో ప్రవర్తిస్తే ప్రజలు కచ్చితంగా తిప్పికొడతారు. వచ్చే ఎన్నికల్లో సింగిల్ డిజిట్‌కూడా రాని పరిస్థితుల్లోకి వెళ్తారు. ఏపీ, తమిళనాడు ఎన్నికల్లో ప్రజలు వన్‌సైడ్‌గా ఇచ్చే తీర్పులు చూశాం. ఈపక్కన ప్రజలు తంతే.. ఆ పక్కన పడతారు. చంద్రబాబు భయపెట్టే ప్రయత్నాలు ఎక్కువ చేస్తాడు. కాబట్టి మనం అప్రమత్తంగా ఉండాలి అని ఉమ్మడి కర్నూలు కేడర్‌ను ఉద్దేశించి వైఎస్ జగన్ అన్నారు.

### ఆయన ఉపముఖ్యమంత్రి కావడం
# ఏపీ ప్రజల దురదృష్టం

మొదటి పేజి తరువాయి

పవన్ నిజానికి సీరియస్ పొలిటీషియన్ కాదని, ఆయన వ్యాఖ్యలను అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ మేరకు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రజలు హిందీ నేర్చుకోవాలన్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ఎలా స్పందిస్తారని అడిగిన ప్రశ్నకు కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లోకి వచ్చిన తొలినాళ్లలో పూర్తిగా వామపక్ష భావజాలంతో కనిపించిన పవన్ కల్యాణ్.. ప్రస్తుతం బీజేపీతో అంటకాగుతున్నారని కవిత విమర్శించారు. పార్టీ పెట్టిన 15 ఏళ్లకు ఎమ్మెల్యేగా ఎన్నికై అనుకోకుండా ఉప ముఖ్యమంత్రి అయ్యారని, అది ఏపీ ప్రజల దురదృష్టమని అన్నారు. చెగువేరాను ఆదర్శంగా తీసుకున్నట్లు ప్రకటించిన పవన్ ప్రారంభంలో సీపీఐ, సీపీఎంతో పొత్తు పెట్టుకున్నారని గుర్తు చేశారు. ఆ తర్వాత లెఫ్ట్ భావజాలం విడిచి హిందుత్వం వైపు మొగ్గు చూపారని, బీజేపీతో పొత్తు పెట్టుకున్నాక ఆయన ప్రవర్తనలో మార్పు వచ్చిందని అన్నారు. హిందుత్వం మీద ఆయనకు ఇప్పుడు అతిభక్తి పెరిగిపోయిందని పేర్కొన్నారు. ఆయన చేసే ప్రకటనల్లో ఒకదానికొకటి పొంతన ఉండదని ఎద్దేవా చేశారు. రేపు తమిళనాడుకు వెళ్లి హిందీ ఇంపోజ్ చేయబోమని చెప్పినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు.

### 11, 12 తేదీల్లో ఏలూరు, కడప జిల్లాల్లో
# చంద్రబాబు పర్యటన...

మొదటి పేజి తరువాయి




ఈ జిల్లాల పర్యటనకు సంబంధించి సీఎంఓ షెడ్యూల్‌ను ఖరారు చేసింది. చంద్రబాబు తన పర్యటనలో భాగంగా ఈ నెల 11వ తేదీ శుక్రవారం ఉదయం పది గంటలకు ఉండవల్లిలోని నివాసం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామాన్ని చేరుకుంటారు. అక్కడ చంద్రబాబుకు స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు స్వాగతం పలుకుతారు. అనంతరం బీసీ వర్గాల ప్రజలతో వారి పని ప్రదేశంలోనే కలిసి మాట్లాడతారు. అనంతరం 11:30 గంటలకు స్థానిక ప్రజావేదిక వద్ద ప్రజలతో ఆయన ముఖాముఖి నిర్వహిస్తారు. ఆ తర్వాత పార్టీ కార్యకర్తలు, నేతలతోనూ సీఎం చంద్రబాబు సమావేశమవుతారు. ఆ తర్వాత తిరిగి 2:30 గంటలకు హెలికాప్టర్‌లో విజయవాడ (గన్నవరం ఎయిర్‌పోర్టు)కు చేరుకుంటారు. గంట విరామం అనంతరం మధ్యాహ్నం 3:30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి సాయంత్రం 4:30 గంటలకు కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 5 గంటలకు ఒంటిమిట్టలోని టీటీడీ వసతి గృహానికి చంద్రబాబు చేరుకుంటారు. తర్వాత ఆరు గంటలకు ఒంటిమిట్టలోని శ్రీకోదండ రామాలయానికి చేరుకుని ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ఆ తర్వాత 6:45 గంటల నుంచి 8:30 గంటల వరకు జరగనున్న ఒంటిమిట్ట సీతారామ కల్యాణ మహోత్సవంలో చంద్రబాబు పాల్గొంటారు. అనంతరం 8:40 గంటలకు అక్కడి టీటీడీ గెస్ట్ హౌస్‌కు చేరుకుని రాత్రికి అక్కడే బస చేయనున్నారు. మరునాడు అంటే 12వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు చంద్రబాబు కడప విమానాశ్రయానికి చేరుకుని అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో ఉదయం 10:30 గంటలకు గన్నవరం చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డుమార్గంలో బయలుదేరి ఉండవల్లి నివాసానికి సీఎం చేరుకుంటారు.

### వాటిని చూసినప్పుడు
# చంద్రబాబునాయుడు గుర్తుకు వస్తారు

హైదరాబాద్: ఐటీ కంపెనీలు, హైటెక్ సిటీని చూసినప్పుడు నారా చంద్రబాబునాయుడు గుర్తుకు వస్తారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మొట్టమొదటిసారి రూ. 2కే ఎన్టీఆర్ బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని, దానిని తీసుకున్న ప్రతి పేదవాడు ఆయనను గుర్తు చేసుకుంటారని అన్నారు. జలయజ్ఞం, రైతుబాంధవుడుగా వైఎస్సార్ ప్రజల మదిలో నిలిచిపోతారని అన్నారు. తన బ్రాండ్ యంగ్ ఇండియా అని ఆయన స్పష్టం చేశారు. విశ్లేషకులు, విమర్శకులు, ప్రజలకు తాను ఒక్కటే చెప్పదలుచుకున్నానని, యంగ్ ఇండియానే తన బ్రాండ్ అని ఆయన అన్నారు. ఎలాంటి బ్రాండ్ లేకుండా, గుర్తింపు లేని ముఖ్యమంత్రిగా ఉంటారా అని కొందరు తనను ప్రశ్నిస్తున్నారని, దానికి సమాధానంగా యంగ్ ఇండియా తన బ్రాండ్ అని చెబుతున్నానని అన్నారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో ఆయన యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ ఎంతో ముఖ్యమైనదని అన్నారు. పోలీసు శాఖపై తనకు స్పష్టమైన అవగాహన ఉందని తెలిపారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని అన్నారు. కేజీ టు పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఆటంకాలు ఉండవని హామీ ఇచ్చారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూలుకు రూ. 100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిధుల విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

# పన్ను ఎగవేతలకుఏఐతో చెక్ పెట్టండి..

మొదటి పేజి తరువాయి



ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు సీఎం చంద్రబాబు నాయుడు.. మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని ఆదేశించారు.. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా ప్రక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని.. వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీడీ.. ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింత వేగం పెంచవచ్చని సూచించారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు సీఎం చంద్రబాబు.. రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి కనిపించింది అన్నారు సీఎం.. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైందని.. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదన్నారు.. జీఎస్టీలో 4.9శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైందన్నారు. కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది.. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఎక్సైజ్ ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 2023-24 కంటే 2024-25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు వసూలయ్యాయని అధికారులు తెలిపారు.

## : “అమర వీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు కొనసాగిద్దాం.”- సిపిఎం



ఎటపాక, ఏప్రిల్-10 జనం రిపోర్టర్ “అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు కొనసాగిద్దామని” సిపిఎం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. పార్టీ మండల కార్యదర్శి కాకా అర్జున్ అధ్యక్షతన అమరజీవి కామ్రేడ్ బండారు సూర్యనారాయణ 33వ వర్ధంతి సభ గోళ్ళగట్ట గ్రామంలో జరిగింది. సభకు ముందుగా స్థానిక శాఖ కార్యదర్శి కామ్రేడ్ బండారు స్టాలిన్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ వర్ధంతి సభలో పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ బిబిజి తిలక్ గారు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ ఐ.వి., పార్టీ ఎటపాక మండల నాయకులు జి.హరి ఈ సభకు హాజరైన ప్రజలనుద్దేశించి, ఉత్తేజపరుస్తూ మాట్లాడారు. ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయడం ద్వారా పార్టీని అభివృద్ధి చేద్దాం అని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం భద్రాచలం నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ నాయకులు యుండి నర్సారెడ్డి గారు, బండారు శరత్ బాబు, భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి సభకు హాజరైన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బండారు భరణి కుమారి, పెనుబల్లి భీష్మారావు, బుద్దుల కొండయ్య, జోగయ్య, కల్లూరి వెంకటరావు, నరేష్ పాల్గొన్నారు.



## నేనుసైతం స్వచ్ఛంద సంస్థకు ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు



ఎటపాక ( జనం రిపోర్టర్ ) : నేడు అవార్డు అందుకొనున్న వ్యవస్థాపకుడు, సీనియర్ రిపోర్టర్ బుడిపిటి నాగార్జున.గత 15 ఏళ్లుగా ఏజెన్సీలో విశేష సేవలుఅంకిత భావంతో సేవలు అందించినందుకు సత్కారంఐదు రాష్ట్రాల నుంచి ఎంపికఎటపాక, న్యూస్ అప్డేట్: ఏజెన్సీలోని మారుమూల గ్రామాల్లో విశేష సేవలు అందించినందుకు ఎటపాక మండలం గౌరీదేవిపేట గ్రామంలోని నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ ను ప్రత్యేక అవార్డు వరించింది. ఇందుకోసం సంస్థ వ్యవస్థాపకుడు, సినియర్ రిపోర్టర్ బుడిపిటి నాగార్జున ను ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ (సోమలరాజు ఫౌండేషన్) డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నేడు(11.04.2025) న సత్కరిస్తుంది. దేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన స్థంస్థల నిర్వాహకులను ఎంపిక చేశారు. వారందరినీ చిత్తూరు జిల్లా కేంద్రంలో విజయం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ ఆధ్వర్యంలో ఈ అవార్డు ప్రదానోత్సవం 11.4.25న జరుగుతుంది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ నేను ఎదుర్కొన్న ఇబ్బందులు కష్టాలు నన్ను ఒక సంస్థ వ్యవస్థాపకుడిగా చేశాయన్నారు. 2010-11లో నా మిత్రుల సహాయంతో నేనుసైతం సంస్థ స్థాపించాం. గత 15 ఏళ్లుగా సేవలు అందిస్తున్నాం. ఆపదలో ఉన్న వారికి సాయం అందించడం సంతోషంగా ఉంది. సంస్థ ద్వారా కరోనా సమయంలోనూ బాధితులకు అండగా నిలిచాం. మన్యంలో అగ్ని ప్రమాద బాధితులకు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు, నిరుపేద కుటుంబాలకు ఎన్నో విధాలుగా సేవలు అందించాం. అవార్డులు వచ్చిన రాకపోయినా నేను అందిస్తున్న సేవలు అందిస్తూనే ఉంటాను. నాకు సహకరించిన మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. నాగార్జునను పలువురు అభినందించారు.

## నార్పల లో ఘనంగా జాతీయ సర్వే దినోత్సవ వేడుకలు



నార్పల ( జనం రిపోర్టర్ ) : :: జాతీయ సర్వే దినోత్సవ వేడుకలను నార్పల తాసిల్దార్ కార్యాలయంలో గురువారం తహసిల్దార్ అరుణకుమారి ఆధ్వర్యంలో రెవిన్యూ సిబ్బంది కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. 1967 సంవత్సరంలో జాతీయ కాన్ఫరెన్స్ నందు సిఫార్సు చేసిన ప్రకారం ప్రతి రాష్ట్రంలో సర్వే శాఖ ఏప్రిల్ 10 వ తేదీన దేశం అంతట జాతీయ సర్వే దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతోందని తహసిల్దార్ అరుణకుమారి తెలిపారు. దీని యొక్క విశిష్టతను ప్రతి సర్వేయర్ తెలుసుకోవాల్సిందని సంబంధిత అధికారులకు తెలుపుతూ, బ్రిటీష్ సర్వేయర్ అయిన కర్నూల్ విలియం లాంప్టన్ ఎంతో ప్రయాసతోను కష్టనష్టములనుకోర్చి అధునాతన సర్వే పరికరాలు అందుబాటులో లేని పూర్వకాలంలో అనగా ఇప్పటికి 223 సంవత్సరములకు పూర్వం అనగా 10. 4. 1802 న తమిళనాడు రాష్ట్రంలోనీ సెయింట్ థామస్ మౌంట్ నకు జి. టి .ఎస్ . యొక్క ప్రథమ బేస్ లైన్ ఖచ్చితమైన కొలతలను అక్షాంశము, రేఖాంశ సహితముగా నిర్ధారించడంలో అపూర్వమైన, అమోఘమైన అనితర సాధ్యమైన విజయము సాధించినారని, దీనికి చిహ్నముగా మనము ఏప్రిల్ 10న జాతీయ సర్వే దినోత్సవం జరుపుకుంటున్నామని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ బ్రహ్మానంద, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసమూర్తి, రీ సర్వేయర్ డిప్యూటీ తాసిల్దార్ నిరోషా, మండలంలోని వివిధ పంచాయతీల సర్వేయర్లు, వీఆర్వోలు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఆర్థిక సాయం



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని దయ్యాలకుంటపల్లి గ్రామానికి రైతు కీ.శే. చెంగాలా వెంకటరాముడు కుమారుడి హరీష్ కాలేజీ ఫిజుల ఖర్చులకి గురువారం ?10000/- రూపాయలు ఆర్థిక సాయం చేసి ఆ కుటుంబానికి టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి అండగా నిలిచారు. విద్యార్థి హరీష్ మాట్లాడుతూ గతంలో కూడా మా నాన్న మరణించినపుడు కూడా ఆర్థికసాయం చేసినారు. మరలా నా కాలేజీ ఫిజులకి, ఖర్చులకీ కూడా ఆర్థికసాయం చేసిన మంచి మనసున్న మారాజైన కాటప్పగారి రామలింగారెడ్డికి విద్యార్థి హరీష్ ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఎర్రిస్వామి, భాస్కర్, కాటమయ్య, సూర్యనారాయణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## నార్పల లో ఉచిత కంటి వైద్య శిబిరం



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని శ్రీ తిక్క స్వామి ఆశ్రమం లో మొరుసు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ వైద్య పరీక్షలకు కంటి పరీక్షలు చేపించుకోవడానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. కంటి వైద్య పరీక్షలను డాక్టర్ నిఖిత నిర్వహించారు. కంటి పరీక్షల అనంతరం దాదాపుగా 30 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడానికి బెంగళూరుకు చెందిన శంకర్ నేత్రాలయ ఆసుపత్రికి వైద్య బృందం తీసుకెళ్లారు. వీరందరికీ ఉచిత కంటి ఆపరేషన్ లతోపాటు ఉచిత కంటి అద్దాలను కూడా శంకర్ నేత్రాలయ ఆసుపత్రి వారు అందచేస్తారని, ఆపరేషన్ల అనంతరం తిరిగి నెల రోజుల తర్వాత కంటి పరీక్షలు సమీక్ష నిర్వహిస్తామని వైద్య బృందం తెలిపారు.



# మీ రేషన్?కార్డు ఈకేవైసీ స్టేటస్ చూసుకోండిలా....

- తహసిల్దార్ కే అరుణకుమారి




నార్పల ( జనం రిపోర్టర్ ) : ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు రేషన్ కార్డే కొలమానం. ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు అందులో వివరాలు నవీకరించాల్సి ఉంటుందని, చిన్న పిల్లలను చేర్చడం, చనిపోయిన వారి పేర్లను తొలగించాలని, అప్పుడే పథకాలకు ఎంత మంది అర్హులు వంటి విషయాలు తెలుస్తాయని తహసిల్దార్ కే అరుణ కుమారి పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈకేవైసీ పెండింగ్ ఉన్న వారి జాబితా ఇప్పటికే రేషన్ డీలర్ల వద్ద ఉందని, వారి వద్దకు వెళితే వివరాలు నమోదు చేస్తున్నారని తెలిపారు. చిరునామా మారిపోయిన వారి పేర్లు పెండింగ్‌లో ఉంటున్నాయని, ఇలాంటి వారు ఆన్‌లైన్లో ఈకేవైసీ స్టేటస్ సొంతంగా తెలుసుకోవచ్చని అధికారులు సూచిస్తున్నారని తెలిపారు .రేషన్ డీలర్/ ఎండీయూ వాహనంలో ఈ పోస్ యంత్రం ఉంటుంది. దానిలో మీ రేషన్‌కార్డు వివరాలు నమోదు చేస్తే సభ్యుల వివరాలన్నీ వస్తాయి. ఎరుపు రంగు గడియలో పేర్లు ఉంటే ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్నట్లు. ఆకుపచ్చ రంగులో ఉంటే వారిది ఈకేవైసీ పూర్తయినట్లే. ఎరుపు రంగు గడిలో పేరు ఉన్న వారు వేలిముద్ర వేస్తే వారి ఈకేవైసీ పూర్తవుతుంది.

### ఆన్‌లైన్‌లోనూ చూసుకోవడం ఎలా ?

గూగుల్ వెబ్ బ్రౌజర్‌లో 1 అని నమోదు చేసి ఎంటర్ నొక్కండి. ‘డిపార్ట్‌మెంట్ ఆఫ్ కన్స్యూమర్ ఎఫైర్స్, ఫుడ్ అండ్ సివిల్ సప్లయిస్, ఏపీ’ అనే సైట్లోకి వెళతారు. దానిలో రేషన్ కార్డు విభాగంలో 6 రకాల ఆప్షన్లు ‘న్యూ’ అనే పేరుతో కనిపిస్తాయి. ఇందులో “ఈపిడిఎస్ అప్లికేషన్ సెర్చ్”, “ రైస్ కార్డ్ సెర్చ్” రెండు ఆప్షన్లలో ఒకదానిని క్లిక్ చేసి రేషన్ కార్డు నంబరు నమోదు చేస్తే అందులో ఉన్నవారి పేర్లు వస్తాయి.గూగుల్ బ్రౌజర్‌లో ఎరుపు రంగు గడిలో ఉన్న దాన్ని క్లిక్ చేయాలి. ఆయా పేర్ల ఎదురుగా సక్సెస్ లేదా ఎస్ అని ఉంటే వారి ఈకేవైసీ అయినట్లే. అలా కాకుండా ఇంకా ఏమైనా ఉంటే మాత్రం ఈకేవైసీ చేయించుకోవాల్సిందే. డీలర్/రేషన్ బండి వద్ద ఈ పోస్ యంత్రంలో వేలిముద్ర వేసి ఈ కేవైసీ పూర్తి చేసుకోండి. దీనికి ఏప్రిల్ 30 వరకు మాత్రమే గడువు ఉంది. 5 సంవత్సరాల లోపు, 80 సంవత్సరాలు పైబడిన వారికి ఈకేవైసీ అవసరం లేదు. మిగిలిన వారంతా విధిగా చేయించుకోవాల్సిందేనని తహసిల్దార్ పేర్కొన్నారు.



## ఈనెల 23న పొన్నూరు మండల సర్వసభ్య సమావేశం..

పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : ఈనెల 23వ తేదీన గుంటూరు జిల్లా పొన్నూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగునని ఎంపీడీ చంద్రశేఖర రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ భవనం పద్మలీల అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో మండల అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించబడునని తెలిపారు. ప్రజాప్రతినిధులతో పాటు మండల స్థాయి అధికారులు ఈ సమావేశానికి తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆసుపత్రి నందు బీజేవైఎం బిజెపి నిరసన



అమరచింత /వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ) : బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు .బీజేవైఎం వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో గురువారం అమరచింత డిఎం ఆర్ఎం ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆస్పత్రి ముందు ఆందోళన, నిరసన చేపట్టారు. చంద్ర ఘడ్ గ్రామానికి చెందిన అనిత అనే గర్భిణీ స్త్రీ ప్రభుత్వాసుపత్రికి వెళ్తే సౌకర్యాలు లేని ప్రవేట్ ఆసుపత్రికి వెళితే ప్రాణాలకు గ్యారెంటీ లేదు. ఇది మన అమరచింత ఆత్మకూర్ పట్టణాలలో రోగులు ఎదుర్కొంటున్న దృష్టికి వనపర్తి జిల్లా అమరచింత మండలం గ్రామానికి చెందిన అనిత గర్భిణి పురిటినొప్పులతో సోమవారం రాత్రి 11:30 గంటల ప్రాంతంలో అమరచింత పట్టణంలోని దేశాయి మురలీధర్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లింది. రాత్రివేళ డాక్టర్ అందుబాటులో లేకపోవడం గర్భిణి స్త్రీని డ్యూటీలో ఉన్న నర్సుని పరీక్షించారు. డెలివరీ చేద్దామని నర్సులు ప్రయత్నించగా బిడ్డ అడ్డం తిరిగింది ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో పంపించారు అక్కడ పరీక్షించి వైద్యులు పరిస్థితి విషమించిందని జిల్లా ఆసుపత్రికి తరలించాలని సూచించారు అర్ధరాత్రి వేళ ఎక్కడికి వెళ్లాలో తెలియక కుటుంబ సభ్యులు అనితను ఆత్మకూర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆమెకు పరీక్షించి వైద్యులు 40000 రూపాయలు ఆపరేషన్ చేస్తామని చెప్పడంతో చేసేదేమీ లేక కుటుంబ సభ్యులు అంగీకరించారు. తీరా ఆపరేషన్ చేస్తూ ప్రసవానికి ముందు బిడ్డ తల ముండని వేరు చేసి కుటుంబ సభ్యుల చేతిలో పెట్టారు. శిశు మృతి చెందిందని అనిత కుటుంబ సభ్యులు రోదించారు .హాస్పటల్ సిబ్బంది సరైన వైద్యం అందించక ఆ గర్భిణీ స్త్రీ పురిటి నొప్పులతో ఇబ్బంది పడుతున్న హాస్పిటల్ బిల్లు చెల్లించాలని చెప్పిఅకుటుంబ సభ్యులపై ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు.ఆ బాధ్యత కుటుంబానికి న్యాయం చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మంత్రి సుధీర్ గారు, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బీట్లీ రాజశేఖర్, మంగ హరికృష్ణ గారు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. తద్వారా హాస్పిటల్ యాజమాన్యం పోలీసు బలగంతో బీజేవైఎం నాయకులను అడ్డుకోవడం జరిగింది. దీనిని బీజేవైఎం చాలా తీవ్రంగా ఖండిస్తుంది. బాధిత కుటుంబానికి న్యాయం చేసే వరకు బీజేవైఎం అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి అశోక్ శివ రవి భాస్కర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## బాధితురాలికి న్యాయం చేయాలని బిజెపి బీజేవైఎం డిమాండ్



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ) : బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు .బీజేవైఎం వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో చంద్ర ఘడ్ గ్రామానికి చెందిన అనిత అనే గర్భిణీ స్త్రీ ప్రభుత్వాసుపత్రికి వెళ్తే సౌకర్యాలు లేని ప్రవేట్ ఆసుపత్రికి వెళితే ప్రాణాలకు గ్యారెంటీ లేదని మన అమరచింత ఆత్మకూర్ పట్టణాలలో రోగులు ఎదుర్కొంటున్న దృష్టికి వనపర్తి జిల్లా అమరచింత మండలం గ్రామానికి చెందిన అనిత గర్భిణి పురిటినొప్పులతో సోమవారం రాత్రి 11:30 గంటల ప్రాంతంలో అమరచింత పట్టణంలోని దేశాయి మురలీధర్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లింది. రాత్రివేళ డాక్టర్ అందుబాటులో లేకపోవడం గర్భిణి స్త్రీని డ్యూటీలో ఉన్న నర్సులు పరీక్షించారు. డెలివరీ చేద్దామని నర్సులు ప్రయత్నించగా బిడ్డ అడ్డం తిరిగిందని ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో పంపించారు అక్కడ పరీక్షించి వైద్యులు పరిస్థితి విషమించిందని జిల్లా ఆసుపత్రికి తరలించాలని సూచించారు. అర్ధరాత్రి వేళ ఎక్కడికి వెళ్లాలో తెలియక కుటుంబ సభ్యులు అనితను ఆత్మకూర్ పట్టణంలోని ఓ, శ్రీ సాయి నర్సింగ్ హోమ్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆమెకు పరీక్షించి వైద్యులు 40000 రూపాయలు ఆపరేషన్ చేస్తామని చెప్పడంతో చేసేదేమీ లేక కుటుంబ సభ్యులు అంగీకరించారు. తీరా ఆపరేషన్ చేస్తూ ప్రసవానికి ముందు బిడ్డ తల ముండని వేరు చేసి కుటుంబ సభ్యుల చేతిలో పెట్టారు. శిశు మృతి చెందిందని అనిత కుటుంబ సభ్యులు రోదించారు .హాస్పటల్ సిబ్బంది సరైన వైద్యం అందించక ఆ గర్భిణీ స్త్రీ పురిటి నొప్పులతో ఇబ్బంది పడుతున్న హాస్పిటల్ బిల్లు చెల్లించాలని చెప్పి ఆ గర్భిణీ స్త్రీ పసికందు ప్రాణం పోవడం జరిగింది.ఆ బాధ్యత కుటుంబానికి న్యాయం



చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మంత్రి సుధీర్, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బీట్లీ రాజశేఖర్, మంగ హరికృష్ణ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. హాస్పిటల్ యాజమాన్యం పోలీసు బలగంతో బీజేవైఎం నాయకులను అడ్డుకోవడం జరిగింది. దీనిని బీజేవైఎం చాలా తీవ్రంగా ఖండిస్తుంది. బాధిత కుటుంబానికి న్యాయం చేసే వరకు బీజేవైఎం అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి అశోక్ శివ రవి భాస్కర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పెంచిన పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధరలు తగ్గించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాస్తారోకో




అమరచింత/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ) : కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రాస్తారోకోను ఉద్దేశించి సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు సి రాజు, మండల కార్యదర్శి %ఖ% రాజన్న లు మాట్లాడుతూ ఇతర దేశాల్లో పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్ ధరలు తగ్గిస్తున్నాయి, కానీ మన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడుతూ ధరలు పెంచుతున్నాయి. ఒకపక్క చిన్న సన్న కారు రైతులు పండించిన పంటకి గిట్టుబాటు ధరలు లేక అకాల వర్షాల వల్ల అనేక ఇబ్బందులు పడుతూ ఉంటే ప్రభుత్వాలు ఏమి సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తున్నాయి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు మర్చిపోయి సామాన్యుల నెత్తిన బండ పెట్టినట్టుగా మారుతున్నాయి ప్రపంచంలో అన్ని దేశాలలో క్రూడాయిల్ ధరలు తగ్గి చమురు ధరలు తగ్గిస్తుంటే మన దేశంలో మాత్రం పెంచుతున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం వలన రవాణా ఖర్చులు పెంచి అన్ని రకముల వస్తువుల మీద భారం పడుతుందాని అన్నారు పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు ఏ సామెలు, కురుమన్న, ప్రేమరత్నం, భక్తరాజు, విజయ్, జిలాని, అగ్గి బీమన్న, నాగరాజు,బీమన్న, పి డి ఎస్ యు నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టి చాకిరికి గురైన కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే రెండు లక్షలు చొప్పున ఆర్థిక సహాయం అందించాలి




రేపల్లె (జనం రిపోర్టర్) :వెట్టిచాకిరికి గురై నిర్బంధించబడ్డ బొబ్బర్లంక ఎస్టీ కుటుంబాలను 15సంరాలు నుండి అమ్మకాలు చేసినా అందరిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి... వెట్టిచాకిరి గురైన కుటుంబాలకు ప్రభుత్వం తక్షణం 2లక్షల రూపాయలు ఆర్థికసహాయం అందజేయాలి...సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. మణిలాల్ డిమాండ్ చేశారు సిపిఎం మరియు కెవిపిఎస్,ఐద్వా ప్రజాసంఘాల నేతలు బొబ్బర్లంక ఎస్టి కాలనీలో వెట్టిచాకిరి గురైన కుటుంబాలను పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా సీహెచ్.మణిలాల్ మాట్లాడుతూ నంబూరు. పద్మ మరియు అగ్ని భార్యాభర్తలు ఇద్దరు వెట్టిచాకిరి,అమ్మకాలకు గురవుతున్న విషయం జిల్లా కలెక్టర్ కి,పోలీస్ అధికారులు ఫిర్యాదు చేసిన ఆనంతరం వెలుగులోకి రావటం జరిగింది, ఎస్సీ,ఎస్టీలు సమాజంలో ఎన్ని చట్టాలు ఉన్నప్పటికీ కులవివక్షకు,దోపిడీకి అన్యాయానికి గురవుతున్నారని చెప్పటానికి ఇంతకంటే నిదర్శనం ఏమీ లేదు,రాజ్యాంగంలో అనేక హక్కులు ఉన్నప్పటికీ చెన్ను.కోటేశ్వరరావు, చెన్ను.వెంకటేశ్వరరావు,చెన్ను.ఏగేసు, చెన్ను.అస్విస్వరరావులు 15 సంవత్సరాల కాలం నుండి లక్షలాది రూపాయలకు మనుషులుని అమ్మకాలు చేస్తు వెట్టిచాకిరి చేయించుకుని,వారి శ్రమను దోచుకుని లక్షలాది రూపాయలు సంపాదించుకున్నారు.ఫిర్యాదుదారులు నంబూరు పద్మ,అగ్ని కుటుంబంమే కాకుండా,నక్క.అంకాలు,లక్ష్మి కుటుంబతో చేన్ను.ఏగేసు వెట్టిచాకిరి చేయించాడు,సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరమ్మ ప్రస్తుతం కూడా చెన్ను.అస్విస్వరరావు దగ్గర ఎలిసెట్టి దెబ్బలో నిర్బంధించబడ్డారు,ఉప్పాల. అంకాలు,చిట్టెమ్మ కుటుంబం వాళ్ళ మాట వినలేదని సొంతంగా చేపలవేట చేసుకుంటున్నారని నిర్బంధించి మూడు నెలల క్రితం బోటు పగలగొట్టారు ప్రస్తుతానికి వెలుగులోకి వచ్చినా ఇ నాలుగు కుటుంబాలు వాళ్ళు వెట్టిచాకిరి, అమ్మకాలు వల్ల తమ జీవితం మొత్తం కొన్ని సంవత్సరాల పాటు ఎస్టీ కుటుంబాలుగా వెట్టిచాకిరికి, బెదిరింపులు,దాడులకు గురయ్యారు కావున ఎస్సీ,ఎస్టీ కేసు నమోదుచేయాలి, కేవలం కొని సెక్షన్లతో పోలీస్ కేసు నమోదు చేశారు,ఎస్సీఎస్టీ కేసు నమోదు చేయకపోవటానికి ఆటంకాలు ఏమిటో బాహ్యసమాజానికి అధికారయంత్రాంగం తెలియజెప్పాలి,ఎస్టీ కుటుంబాన్ని బెదిరించి దుర్భాషలాడితే ఎస్సీఎస్టీ కేసు పరిధిలోకి వస్తుంది,కావున వెట్టిచాకిరి చేయించుకుని అమ్మకాలు చేసినా 4 పైన ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలి. కార్మికశాఖ అధికారులు బాండెడ్ లేబర్ చట్టం ప్రకారం చెన్ను.అస్విస్వరరావు అనే అతనికి 6లక్షల రూపాయలు ఫైన్ వేసినట్లు చెప్తున్నారు, అలానే గత 15 సంవత్సరాల నుండి పని చేయించుకున్న మిగిలిన 3 మీద కూడా ఫైన్ వేయాలి,ఫైన్ డబ్బులు బాధితులకు చేరటానికి సమయం పడుతుంది,కావున తక్షణ సహాయంగా ప్రభుత్వం సాంఘిక సంక్షేమశాఖ ద్వారా లేదా ప్రత్యేకంగా వెట్టిచాకిరి గురైన కుటుంబాలకు తక్షణం 2 లక్షల రూపాయలు తక్షణసహాయం అందజేయాలి.కేవలం 4 కుటుంబాల విషయాలే బయటకు వచ్చినప్పటికీ బొబ్బర్లంక ఎస్టి కాలనీలో 123 మంది జనాభా 46 కుటుంబాలు వారు ఏ కుటుంబాలు ఎక్కడ వెట్టిచాకిరికి గురయ్యారు అని వివరాలు ఆర్డిఓ స్థాయి అధికారి ద్వారా పూర్తి సమాచారం సేకరించి,ఈ కుటుంబాలు అన్నిటికీ రక్షణ కల్పించి,చట్ట ప్రకారం దోషులపై కేసులు పెట్టాలి,స్థానిక ప్రజా ప్రతినిది గౌరవ రెవెన్యూమంత్రి గారు కూడా ప్రత్యేక చొరవతో ప్రభుత్వం నుండి తక్షణం సహాయం అందించేలాగా,మరియు వెట్టిచాకిరి చేయించినా 4 దోషులు మరియు వారికి మద్దతుగా నిలబడిన అందరి మీద చర్యలు తీసుకొనేలాగా అధికార యంత్రాంగాన్ని కదిలించాలి.ఈ సందర్భంగా జిల్లా లేబర్ కమిషనర్ మరియు పోలీస్ అధికారులతో బాధిత కుటుంబాలకు అన్ని విధాల న్యాయంచేయాలని ఫోన్ ద్వారా మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం, కెవిపిఎస్,ఐద్వా,నాయకులు కెవి.లక్ష్మణరావు,కె.ఆశీర్వాదం, డి.ఆగస్టిన్,కే.నాంచారమ్మ, జి.దానియేలు తదితరులు పాల్గొన్నారు...

## వివిఐటి కళాశాల ఇకపై వివిఐటి విశ్వవిద్యాలయం




పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : వివిఐటి కళాశాల, వివిఐటి విశ్వవిద్యాలయం (వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నో లాజికల్ యూనివర్సిటి)గా రూపాంతరం చెందిందని, ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందుకున్నట్లుగా వివిఐటి విద్యాసంస్థల అధినేత వాసిరెడ్డి విద్యాసాగర్ ప్రకటించారు. “ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్” ప్రకటనకు తగ్గట్టు కేవలం రెండు నెలల వ్యవధిలో ప్రభుత్వం వివిఐటి అభ్యర్ధనను పరిశీలించి యూనివర్సిటి హెరీదాను కల్పించినదని అందుకుగాను ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. 40 సంవత్సరాలు క్రితం ఆప్టెక్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ప్రారంభమైన విద్యాసంస్థలు యూనివర్సిటీ స్థాయికి ఎదగటం, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తులో భాగం కావడం సంతోషాన్ని అందించిందని పేర్కొన్నారు. ఈసందర్భముగా వివిఐటి విశ్వవిద్యాలయం ప్రాంగణములో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశములో ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, సెక్రటరి సూర్యదేవర బదరి ప్రసాద్, జాయింట్ సెక్రటరి మామిళ్ళపల్లి శ్రీకృష్ణతో కలసి విశ్వవిద్యాలయం లోగో, బ్రోచర్లను విడుదల చేసారు. ఈవిద్యా సంవత్సరం నుండి విశ్వవిద్యాలయంలో అప్పా స్కూల్ ఆఫ్ బిజినెస్ ను ప్రారంభించి మేనేజ్ మెంట్ స్టడీస్ (ఎమ్.బి.ఎ. బి.బి.ఎ)లను అందించనున్నట్లు వివరించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని నినాదంతో వివిఐటి సంస్థలను ఏర్పాటుచేయటం జరిగిందని, తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులకు ఉత్తమ క్రమశిక్షణతో, విలువలతో కూడిన ఉత్తమ విద్యను అందించడం మాలక్ష్యం అని ఆయన తెలిపారు. కళాశాల ఉన్నతిలో, ప్రణాళికలలో, కార్యక్రమాలలో విద్యార్థులు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది భాగస్వామ్యంతో మెరుగైన ఫలితాలను సాధించామని అన్నారు. ప్రతిభగల విద్యార్థులకు తక్కువ ఖర్చుతో ఉన్నత విద్యను అందిస్తామన్న హామి ఇచ్చారు. అడ్మిషన్స్ డైరెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ వివిఐటి యూనివర్సిటీలో విద్యార్థులు ప్రవేశం పొందేందుకు ప్రవేశ పరీక్ష వ్రాయవలసి ఉంటుందని ఏప్రియల్ 24వ తారీఖున ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్షలో ఫలితాల ప్రామాణికంగా ప్రవేశాలు, స్కాలరషిప్ అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపల్ డా? వై. మల్లిఖార్జునరెడ్డి. విభాగాదిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### శిరిడి సాయిబాబా దేవాలయం వద్ద
## సీతా దయాకర్ రెడ్డి అన్నదానం



ఆత్మకూర్ /వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ) : ఆత్మకూరు పట్టణంలో శ్రీ షిరిడి సాయి దేవాలయమత గురువారం కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి సతీమణి బాలల హక్కుల పరిరక్షణ చైర్పర్సన్ శీతా దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారులు సిద్ధార్థ రెడ్డి. కార్తీక్ రెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగదభిరామరెడ్డి ఎస్.టి.డి శ్రీనివాసులు. కోట్ల వెంకటేష్, తిరుపతయ్య గౌడ్, గోపాన్ పేట రవిశెట్టి,జూరాల రవికుమార్ ,మూలమల్ల ప్రతాపరెడ్డి, కట్టెలమండి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19,20 తేదీల్లో
## ఓపెన్ టు ఆల్ ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు

అమరచింత /వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ) : అమరచింత మండలం వీర్లదిన్నె గ్రామంలో ఈనెల 18న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా గ్రామంలో ఓపెన్ టు ఆల్ కబడ్డీ ఇన్విటేషన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చుక్క చిన్న ఆసి రెడ్డి, చుక్కచిన్న వెంకట్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19, 20 తేదీల్లో నిర్వహించే కబడ్డీ పోటీలకు ఆసక్తిగల యువకులు పాల్గొనాలని కోరారు. ఈ పోటీలో పాల్గొనేవారు ఎంట్రీ ఫీజు 500 చెల్లించాలన్నారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 50016, రెండవ బహుమతి 40016, మూడో బహుమతి 30016 నాలుగవ బహుమతి 20016, నగదు అందజేస్తామని తెలిపారు. క్రీడాకారులు ఈ కింది నెంబర్లు పెద్ద ప్రభాకర్ 9989144600, చిన్న ప్రభాకర్ 9912833874, కొంచెం నరసింహ 9912389354 లను సంప్రదించాలని వారు కోరారు.

### కనుల పండువగా..
## శ్రీ సత్యమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు
ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ ( జనం రిపోర్టర్ ) : నందిగామ మండలం అంబారుపేట లో స్వయంభు శ్రీ సత్యమ్మ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారి జాతర మహోత్సవం కనుల పండువగా జరిగింది. ఏటా ఐదు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కాగా, ఏపీ ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు.



గురువారం నాడు అమ్మవారి జాతర మహోత్సవాలకు విచ్చేసిన తంగిరాల సౌమ్య కు ఆలయ కమిటీ సభ్యులు మరియు అధికారులు సాదర స్వాగతం పలికారు.గుడి కమిటీ చైర్మన్ మంచాల మాధవ్ మరియు కూటమి నేతలతో కలిసి తంగిరాల సౌమ్య శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.విశేష అలంకారములు, నిత్య పూజా కార్యక్రమములు, హెూమ కార్యక్రమములు, శ్రీ అమ్మవారి గ్రామబోనాలు, ప్రభబండ్ల ఊరేగింపు వైభవముగా జరిగాయి. సువర్ణ పుష్పములతో ఖడ్గమాలార్చన, అమ్మవారికి పంచ హారతులు, నీరాజన మంత్రపుష్పములతో అంగరంగ వైభవంగా జాతర మహోత్సవాలు నిర్వహించారు. వేద పండితులు తంగిరాల సౌమ్య కు ఆశీర్వచనం అందజేయగ, ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బంగారు కుటుంబానికి విచ్చేయడం హర్షనీయం.
: ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ( జనం రిపోర్టర్ ) : నందిగామ పట్టణం కాకాని నగర్ నందు గురువారం నాడు ఈనెల 5వ తేదీ శనివారం నాడు చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో పి4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబం కొండ్రు వెంకటేశ్వరరావు, వెంకట్రావమ్మ గారి దంపతుల స్వగృహానికి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేయడం గర్వించదగిన విషయమని తంగిరాల సౌమ్య తెలియజేశారు. ఈ సందర్భంగా బంగారు కుటుంబం కొండ్రు వెంకటేశ్వరరావు, వెంకట్రావమ్మ దంపతులు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ని వారి కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఎంతటి అవకాశాన్ని తమ కుటుంబానికి కలుగజేసినందుకు శాలువాతో సత్కరించి వారి కృతజ్ఞతలు తెలియజేశారు. చంద్రబాబు నాయుడు పేద ప్రజల పక్షపాతి అని రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్న అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా నారా చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని ప్రపంచం గర్వించదగిన నేతలలో నారా చంద్రబాబునాయుడు ఎవరు కనీవినీ ఊహించని రీతిలో కొండ్రు వెంకటేశ్వరరావు,వెంకట్రావమ్మ దంపతుల స్వగృహానికి విచ్చేయడం సంబరమాశ్చర్యాలకు గురిచేసిందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఎన్కెపల్లిలో వీర హనుమాన్ శోభాయాత్ర పోస్టర్ రిలీజ్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి చేవెళ్ల ( జనం రిపోర్టర్ ) : చేవెళ్ల: ఈనెల 12న చేవెళ్ల పట్టణంలో నిర్వహించే వీర హనుమాన్ శోభాయాత్రకు హిందువులు పెద్ద ఎత్తున తరలిరావాలని డీలర్ మైపాల్ రెడ్డి కోరారు గురువారం చేవెళ్ల మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా శోభయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి హాజరైన డీలర్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త నిష్ఠతో ధర్మం కోసం పనిచేయాలని హిందూ సంఘటితం కోసం నిర్వహించే వీర హనుమాన్ శోభాయాత్రలో హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొని హిందూ శక్తిని చాటాలన్నారు పేద, ధనిక, నిమ్న, అగ్రవర్ణాల భేదం లేకుండా హిందువులంతా సంఘటితమై నిలబడాలని కోరారు ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు పలువుట నరసింహారెడ్డి, కురువ నరసింహులు, అల్లం అనిల్, నరసింహులు, రుక్కాయ, రాములు, సత్తయ్య, లింగం గౌడ్, మున్నూరు శ్రీకాంత్, కందికొండమహేందర్, బేకరీ శ్రీకాంత్, తాటికొండ కర్ణాకర్, శ్రీకాంత్ (చింటు) నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు

## మెగా కిడ్స్ కార్నివాల్ లో అదరగొట్టిన ఏకత్వ కిడ్స్



ఎన్టీఆర్ జిల్లా,నందిగామ ( జనం రిపోర్టర్ ) : ఏకత్వ కిడ్స్ ప్లే స్కూల్ ఇటీవల ఏర్పాటుచేసిన మెగా కిడ్స్ కార్నివాల్ లో ఏకత్వ కిడ్స్ అద్భుత ప్రదర్శన ఇచ్చారు,నందిగామ లోనే మొట్టమొదటిసారిగా ప్లే స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మెగా కిడ్స్ కార్నివాల్ ఏర్పాటు చేయడం అందులో విద్యార్థులు ఆల్రౌండ్ డెవలప్మెంట్ తో ఆటపాటలు, డాన్సులు కేరింతలతో ఆహుతులను అలరించటం కేవలం ఏకత్వ కిడ్స్ కే సాధ్యం అనేలా అద్భుత ప్రతిభను చాటారు.ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యవ్యక్తులు మాట్లాడుతూఏకత్వ కిడ్స్ ప్లే స్కూల్లో సామాజిక స్పృహ కలిగి ఉండాలనే సద్గుణాలను రంగరించి విద్యార్థులను భవిష్యత్ తరాలకు



అనుగుణంగా సర్వగుణ సంపన్నులుగా అందజేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. విజయవాడ వరద బాధితుల కోసం స్వయంగా విరాళాలు సేకరించి ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేయడం వారిలోని దయార్ద్ర, దాన, సహాయ గుణాలను చాటి చెబుతుందని, ఈ సంవత్సరంలో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్,రంజాన్ - ఉగాది మేలు కలయికల రెండు పరస్పర భిన్న మతస్తుల పండుగలను మేళవించి జరిపించిన వేడుక నభూతో న భవిష్యతి అన్న చందంగా నిర్వహించారని,ఇక క్రిస్మస్ వేడుకలు, సంక్రాంతి వేడుకలు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ముఖ్యంగా తెలుగువారి సంప్రదాయాలను మరో తరానికి అందజేయడంలో ఏకత్వ కిడ్స్ యాజమాన్యం 100% సఫలీకృతులు అయ్యారన్నారు.విద్యార్థులు తమ సహచర మిత్రులతో కలిసిమెలిసి ఉండడం వారిలో ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు బృందంగా ఏర్పడి వారి ఇంటికి వెళ్లి మరీ వారిని పలకరించడం వారి బాగోగులు అడిగి తెలుసుకోవడం చిన్నప్పటినుండే అలవాటు చేస్తున్నారు ఏకత్వ కిడ్స్ యాజమాన్యం అని, ఇది ఎంతో గొప్ప విషయమని అన్నారు.రెండు సంవత్సరాల వయసు పిల్లలే ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ డే రోజు ఏర్పాటుచేసిన ఆటలలో తమ అద్భుత ఆట తీరును ప్రదర్శించి ఔరా అనిపించారని,ఈ బృహత్తర కార్యక్రమాలకు కర్త, కర్మ ,క్రియ ఏకత్వ కిడ్స్ డైరెక్టర్ శాంతి ప్రత్యూష అమరనేని అని ఈ సందర్భంగా వక్తలు ఆమె చేపడుతున్న వినూత్న కార్యక్రమాలను కొనియాడారు.నందిగామ ప్రాంతంలో చిన్న పిల్లలకు ఇలాంటి అన్ని వసతులతో ఏకత్వ కిడ్స్ ప్లే స్కూల్ అందుబాటులో ఉండడం నిజంగా ఈ ప్రాంతం వారికి ఒక వరంగా చెప్పుకోవచ్చు,ఎందుకంటే డబ్బు పోతే తిరిగి సంపాదించుకోగలం,ఉద్యోగం పోతే మరల ప్రయత్నించి తెచ్చుకోగలం, కానీ చిన్నారుల విలువైన సమయాన్ని,వారి బాల్యాన్ని కోల్పోతే మళ్ళీ సాధించుకోలేం చిన్నారుల అత్యంత విలువైన బాల్యాన్ని మంచి (ఏకత్వ కిడ్స్ లాంటి) పాఠశాలలో చేర్పించడం ద్వారా మరెవ్వరూ పొందలేని గొప్ప అనుభూతిని, ఆప్యాయతను, మంచి గుణాలను నందిగామ ప్రాంతవాసుల పిల్లలు ఏకత్వ కిడ్స్ ప్లే స్కూల్ ద్వారా పొందుతున్నారు. విలువ కట్టలేని విద్యార్థుల బాల్యాన్ని పేరుకు మాత్రమే నడిపే పాఠశాల/ ప్లే స్కూల్లో కాకుండా ఇలాంటి అన్ని వసతులు, విద్యార్థుల ఆల్రౌండ్ డెవలప్మెంట్, కమిట్మెంట్ ఉన్న పాఠశాలలో ( ఏకత్వ కిడ్స్ ప్లే స్కూల్ ) చేర్పిస్తే వారి భవిష్యత్తు బంగారుమయం అవుతుందని వక్తలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అమరనేని రమేష్ బాబు, అమరనేని జ్యోతి, మనోజ్ అమరనేని, సింధూర అమరనేని, అమరనేని కార్తీక్, ఏకత్వ కిడ్స్ డైరెక్టర్ శాంతి ప్రత్యూష అమర నేని, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఈర్లదిన్నె, నందిమల్లలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





అమరచింత /వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ) : అమరచింత మండలంలోని ఈర్లదిన్నె, నందిమల్ల గ్రామాలలో గురువారం ఐకెపి, కాంగ్రెస్, రెవిన్యూ అధికారులు వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈర్లదిన్నెలో తహసిల్దార్ రవికుమార్, నందిమల్ల లో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటరెడ్డి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరవింద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్,ఏపిఎం కృష్ణవేణి, ఎం ఎం ఎస్ అధ్యక్షురాలు వెంకటమ్మ సింగిల్ విండో డైరెక్టర్ చుక్క వెంకట్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చుక్క అంజన్న, గౌని వెంకటరెడ్డి సీసీ తిరుపతమ్మ ఏఈఓ హరితారెడ్డి,బీసన్న



రామలక్ష్మమ్మ మేకల రామలక్ష్మమ్మ జములమ్మ గోవిందమ్మ చుక్క చిన్న నారాయణ తో పాటు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ టు
## అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే కు గ్రీన్ సిగ్నల్



సిటీ ఇంచార్జ్ అనిల్. కుమార్, హైదరాబాద్, ఏప్రిల్ 10 :( జనం రిపోర్టర్ ) : ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్రం ఫోకస్ చేసింది. ఇందులో భాగంగా అమరావతి, హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వెంటనే డీపీఆర్ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ఫిబ్రవరి 3న కేంద్రహెూంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ 15 శాఖల అధికారులతో సుదీర్ఘ సమావేశం నిర్వ హించారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ప్రతిపాదనలతో పాటు విభజన చట్టం ప్రకారం ఉన్న పెండింగ్ అంశాలపై చర్చించారు. ఆ సమావేశానికి సంబంధించిన మినిటస్ను ఇటీవల ఏపీ, తెలంగాణ సీఎస్ ల కు కేంద్రహెూంశాఖ పంపించింది. తాజాగా అమరావతి, హైదరాబాద్ గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవేకి కేంద్రం పచ్చజెండా ఊపిం ది. డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణాశాఖను ఆదేశించింది. తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.

# పార్టీలో పొజిషన్ కోసం కవిత తాపత్రయం



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, ఏప్రిల్ 10 :( జనం రిపోర్టర్ ) : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కి పెద్ద కష్టమే వచ్చి పడింది. ఆయన ముద్దుల కూతురు కవిత తనకు పార్టీలో ఏదో ఒక పెద్ద పొజిషన్ ఇవ్వాల్సిందేనని పట్టు పట్టుకుని కూర్చుందట. లిక్కర్ కేసులో జైలు కెళ్ళి వచ్చాక కవితకు తనను తాను ఎస్టాబ్లిష్ చేసుకోవడానికి ఒక పెద్ద కార్యక్రమం ఏది దొరకడం లేదు. అంతేకాకుండా పార్టీలో కూడా కవిత కంటూ ఒక పొజిషన్ లేకపోవడంతో ఏ హెూదాతో మాట్లాడాలో అర్థం కాక తనకు ఏదో ఒక పెద్ద పోస్ట్ ఇవ్వాలంటూ కెసిఆర్ ని డిమాండ్ చేస్తుందట కవిత.తెలంగాణ జాగృతి తరపున కవిత ఇప్పటికే ముమ్మరంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అటు జ్యోతిరావు పూలే ఫ్రంట్ పేరుతో వివిధ కార్యక్రమాలు చేస్తూ బీసీలకు కూడా దగ్గరయ్యే ప్రయత్నంలో ఉన్నారామె. జైలు నుంచి వచ్చాక కొన్నాళ్ళు కామ్‌గానే ఉన్నా%ా% ఇటీవలి కాలంలో పార్టీ పిలుపునిచ్చే కార్యక్రమాలతో పాటు సొంతగా కూడా కొన్ని ప్రోగ్రామ్స్ నిర్వహిస్తోంది కవిత.అయితే%ా% ఇలా బీసీ రిజర్వేషన్స్ మీద రౌండ్ టేబుల్ డిస్కషన్స్, జాగృతి పేరుతో ఇతర కార్యక్రమాలు ఎన్ని నిర్వహించినా%ా%. పెద్దగా ఉపయోగం ఉండదని, బీఆర్ఎస్ కీలక పదవిలో ఉండి ప్రోగ్రామ్స్ నిర్వహిస్తే ఆ కిక్కే వేరని అంటున్నారట కవిత సన్నిహితులు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నా%ా%. ఆ పదవితో రాష్ట్రం మొత్తం తిరగడం కాస్త ఇబ్బందిగా ఉంటోందట. అందుకే%ా% పార్టీలో స్టేట్ లెవల్ పోస్ట్, అది కూడా కీలకమైనది తీసుకోవాలన్నది కవిత ప్లాన్. అందుకు తగ్గట్టే ఆమె కూడా సదరు కీలక పదవి గురించి%ా% తండ్రి కేసీఆర్ దగ్గర ప్రస్తావించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి పార్టీ వర్గాల్లో. ఆ మధ్య పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్ కూడా కవిత ప్రస్తావన తీసుకువచ్చారు. తెలంగాణ జాగృతి తరఫున ఆమె కార్యక్రమాలు చేసుకుంటూ వెళ్తున్నారు%ా% పార్టీ కూడా సహకరించాలని చెప్పారు. ఆ తర్వాతే జాగృతి ప్రోగ్రామ్స్ ఇంకా ఊపందుకున్నాయి. ఇక ఇదే ఊపులో%ా%. జాగృతి కన్నా%ా% డైరెక్ట్‌గా పార్టీ రాష్ట్రస్థాయి పదవి తీసుకుని ప్రజల్లోకి వెళితే ఇంకా లాభం ఉంటుందన్న ఆలోచనలో ఉంది కెసిఆర్ కుమార్తె. కవిత ఏం చేసినా%ా% అంతిమ లక్ష్యం బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావడమేకాబట్టి%ా% పెద్ద పదవితో పోరాడితే%ా%. ఇంకా ఎఫెక్టివ్‌గా ఉంటుందని భావిస్తోంది. ప్రస్తుతం పార్టీ అధ్యక్షుడు కేసీఆర్, కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్. కవితకు కూడా ఆ స్థాయిలోనే ఓ పదవిని క్రియేట్ చేసి ఇస్తే బాగుంటుందన్న చర్చ జరుగుతోందట కొన్ని సర్కిల్స్‌లో. ఖాళీగా ఉన్న సెక్రటరీ జనరల్ కానీ, లేదంటే%ా% వైస్ ప్రెసిడెంట్ పదవిని కొత్తగా క్రియేట్ చేసిగానీ.. ఆ పదవిలో ఉండాలన్నది కవిత మనసులో మాట. దీనికి సంబంధించి ఇప్పటికే కేసీఆర్‌కు క్లారిటీ ఇచ్చినట్టు సమాచారం. ప్రస్తుతానికి బీఆర్ఎస్ కంటే ఎక్కువగా జాగృతి కార్యక్రమాలు నడుస్తున్నాయి. ఇదే ఊపుతో పార్టీ పదవి తీసుకుని జనాల్లోకి వెళితే ఇంకా కలిసి వస్తుందని కేసీఆర్‌ని కన్విన్స్ చేయడానికి కవిత ప్రయత్నిస్తోంది. అయితే ఇక్కడే ఇంకో సమస్య వచ్చింది. ఇప్పటికే బీఆర్ఎస్ మీద కుటుంబ పార్టీ ముద్ర ఉంది. తండ్రీ కొడుకులు ప్రెసిడెంట్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారని విమర్శిస్తున్నాయి విపక్షాలు. నిజానికి కవితపై తెలంగాణ సమాజంలో మొదటి నుంచి చాలా వ్యతిరేకత ఉంది. ప్రత్యక్ష ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా ఓడిపోయిన తర్వాత కవిత ఒత్తిడితో మళ్లీ ఆమెకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చాడు కేసీఆర్. అప్పుడే ఆమెపై చాలా వ్యతిరేకత వచ్చింది. కానీ కూతురు మీద ప్రేమతో కెసిఆర్ అవేమీ లెక్క చేయలేదు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవిత బాగోతం కెసిఆర్, బి ఆర్ ఎస్ ప్రతిష్టను పూర్తిగా దిగజార్చింది. కవిత అరెస్టు వల్లే బి ఆర్ఎస్ మొన్నటి లోక్సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలుచుకోలేక దారుణంగా ఓడిపోయింది. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని నుంచి జైలు నుంచి బయటకు వచ్చాక కవితని ఎక్కువగా జనంలోకి రావద్దని కెసిఆర్ ఆదేశించా డు. కానీ అవేమీ వినకుండా రెండు నెలలకి ప్రజాక్షేత్రంలోకి వచ్చేసారు కవిత. ఇప్పుడు ఏకంగా బీసీ నినాదం ఎత్తుకొని రోజుకో కార్యక్రమం చేస్తున్నారు. అసలు కవిత ఏం చేస్తున్నారో పార్టీ హై కమాండ్ కి కూడా తెలియడం లేదు. ఇలా పార్టీకి సమాచారం లేకుండా కార్యక్రమాలు చేయడం కరెక్ట్ కాదని ఆమెకు నచ్చ చెప్పాలని కెసిఆర్ చేసిన ప్రయత్నం ఫలించలేదు.ఏదో ఒక పెద్ద పోస్ట్ ఇస్తే అప్పుడు అందరికీ చెప్పి చేస్తానంటూ కవిత ఇచ్చిన సమాధానం ఇప్పుడు కేసీఆర్ కుటుంబంలో అందరినీ ఆలోచనలో పడేసింది. ఇప్పుడు కవితకు పెద్ద పోస్ట్ ఇస్తే ఇప్పటికే టిఆర్ఎస్ లో మూడు పవర్ సెంటర్లు ఉన్నాయి. ఇప్పుడు నాలుగో పవర్ సెంటర్ కూడా తయారైపోతుంది. జనంలో రాంగ్ మెసేజ్ వెళుతుంది అని కెసిఆర్ ఆలోచిస్తున్నారట. కవిత మాత్రం ఐ డోంట్ కేర్. నాకు ఏదో ఒక పోస్ట్ ఇస్తారా ఇవ్వరా అని డిమాండ్ చేస్తుంది అట. పార్టీ పుట్టిన నాటి నుంచి. పార్టీ జీవితం గా బతికే హరీష్ రావుకి ఇప్పటివరకు వరకు పార్టీలో ఒక పెద్ద పోస్ట్ అంటూ ఏమీ ఇవ్వలేదు. ఇప్పుడు కవితలు తీసుకొచ్చి. సెక్రటరీ జనరల్ వైస్ ప్రెసిడెంట్ ఇలాంటి ఉద్యోగాలు క్రియేట్ చేసి ఇస్తే ఇప్పటికే అసంతృప్తితో ఆవేదంతో రగిలిపోతున్న హరీష్ రావు ని ఇంకా రెచ్చగొట్టినట్టు అవుతుంది అని కెసిఆర్ ఆలోచిస్తున్నారట. కవిత మాత్రం డాడీ నాకు ఏదో ఒక జాబ్ చూడు కష్టంగా ఉంది అని రోజు విన్నపాలు చేస్తున్నట్లు సమాచారం.

# తెలంగాణలో స్కూళ్లకు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు సెలవులు



సిటీ ఇంచార్జ్ అనిల్. కుమార్, హైదరాబాద్, ఏప్రిల్ 10 :( జనం రిపోర్టర్ ) : తెలంగాణలో స్కూళ్లకు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు సెలవులుతెలంగాణలో స్కూళ్లకు వేసవి సెలవులపై స్పష్టత: ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు సెలవులుతెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ఉపశమనాన్ని కలిగించే కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరిగి, ఎండలు తీవ్రంగా మండుతున్న నేపథ్యంలో, స్కూళ్లకు వేసవి సెలవులు ప్రకటించింది. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ మరియు ఎయిడెడ్ పాఠశాలలకు సెలవులు ఉండనున్నాయని విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. పాఠశాలలు తిరిగి జూన్ 12న ప్రారంభం కానున్నాయి.ఇటీవల వేసవి సెలవులపై సోషల్ మీడియాలో, ఇతర వేదికల్లో రకరకాల ఊహాగానాలు, తప్పుడు సమాచారం చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో విద్యాశాఖ ఈ ప్రకటనతో స్పష్టతనిచ్చింది. ఈ షెడ్యూల్‌ను తెలంగాణ అకడమిక్ క్యాలెండర్ 2024-25 ప్రకారమే నిర్ణయించినట్టు స్పష్టం చేసింది.ప్రస్తుతం రాష్ట్రంలో ఒక్కపూట బడుల విధానం అమలులో ఉంది. ఉదయం మాత్రమే పాఠశాలలు కొనసాగుతున్నాయి. అయితే, వేసవి సెలవులు రాగానే మొత్తం 45 రోజులకుపైగా పాఠశాలలు మూతపడనున్నాయి. దీనివల్ల విద్యార్థులకు వేసవిలో విశ్రాంతి లభించనుంది.ముఖ్యాంశాలు:వేసవి సెలవులు ప్రారంభం: ఏప్రిల్ 24, 2025పాఠశాలలు పునఃప్రారంభం: జూన్ 12, 2025సెలవుల కాలప్రమాణం: సుమారు 45 రోజులుఅమలులో ఉన్న విధానం: ఒక్కపూట బడులు (హాఫ్ డే స్కూల్స్) ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలకు వర్తింపుఈ నిర్ణయంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఒకరకంగా స్పష్టత వచ్చింది. వేసవి సెలవుల కాలాన్ని పరిగణలోకి తీసుకుని, అవసరమైన విధంగా కుటుంబాలు తమ యోజనలను సిద్ధం చేసుకోవచ్చు.

# ట్రై సైకిళ్ళ తయారీ నిలుపుదలపై ఫిర్యాదు...



ఏప్రిల్ 10 పొదిలి( జనం రిపోర్టర్ ) : ఈరోజు గుంటూరులో నీ మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ ఇంచార్జి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీయుత. %వీ%. వేణుగోపాల రెడ్డి గారినీ కలసి ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రగతి భవనంలోని శిక్షణా మరియు ఉత్పత్తి కేంద్రంలో (ట్రై సైకిళ్ల తయారీ కేంద్రం) ట్రై సైకిళ్ళ తయారీని నిలుపుదల చేయటంతో ఆంధ్రప్రదేశ్ లోని 7 జిల్లాల అర్హులైన దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విచారించి చర్యలు తీసుకోవాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా..వివరాలలోకి వెళితే..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అర్హులైన దివ్యాంగులకు సకాలంలో ట్రై సైకిళ్లను పంపిణీ చేయమని ఆదేశాలు ఇచ్చిన కొంతమంది అధికారుల నిర్లక్ష్య పూరితమైన విధానాలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు దివ్యాంగులు. ప్రకాశం జిల్లా ఒంగోలు లోని శిక్షణా మరియు ఉత్పత్తి కేంద్రం ట్రై సైకిళ్ల తయారీని అర్ధాంతరంగా గత సంవత్సర కాలంగా నిలుపుదల చేయటంతో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల అర్హులైన దివ్యాంగులు ట్రై సైకిళ్లు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఒంగోలులో తయారయ్యే ట్రై సైకిళ్లు ప్రకాశం జిల్లాతో పాటు బాపట్ల, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణ మరియు ఏలూరు జిల్లాలకు కూడా ఇక్కడ నుండే ట్రై సైకిళ్లు సరఫరా అవుతుంటాయి అయితే గత సంవత్సరకాలంగా ట్రైసైకిల్లా టెండర్ దారుడికి ప్రకాశం జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ గార్లకు ఎటువంటి తేడాలు వచ్చాయో తెలియదు కానీ నిధులు ఉన్న సకాలంలో ట్రై సైకిళ్లు అందజేయడం లేదు 2020 సంవత్సరంలో సుమారు 1465 ట్రై సైకిళ్లు తయారు చేయమని ప్రభుత్వం సుమారు 80 లక్షల రూపాయలను విడుదల చేసింది నాటి నుండి నేటి వరకు ఇప్పటికీ 800 ట్రైసైకిళ్లను మాత్రం తయారు చేసి పైన పేర్కొన్న జిల్లాలకు పంపిణీ చేయడం జరిగింది. అయితే గతంలో విధులు నిర్వహించి ప్రస్తుతం సస్పెండ్ అయిన ఎం.డి గారి వల్ల ప్రకాశం జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ జి. అర్చన ట్రై సైకిళ్లను తయారవ్వకుండా అడ్డుకున్నారనేది వాస్తవం. ఎందుకంటే ఈమెకు మరియు గుత్తేదారుడికి ఆర్థికపరమైన అంశాల మీద అర్థాంతరంగా ట్రై సైకిల్ తయారీ ని నిలుపుదల చేయటంతో రాష్ట్రంలోని సుమారు 7 జిల్లాల దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిధులు ఉన్న సంవత్సరకాలంగా ట్రై సైకిళ్ళ తయారీని ఎందుకు నిలుపుదల చేశారు ఇట్టే అర్థమవుతుంది. దీనివల్ల రాష్ట్రంలోని దివ్యాంగులు సమయానికి ట్రై సైకిళు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కనుక తమరైన పై విషయాలన్నిటిమీద సమగ్రంగా విచారించి రాష్ట్రంలోని అర్హులైన దివ్యాంగులకు సకాలంలో ట్రై సైకిళ్లు అందే విధంగా చర్యలు తీసుకొని ఈ పరిస్థితి కారణమైన సంబంధిత అధికారుల మీద కఠినంగా శాఖ పరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వా ప్రతిష్టకు భంగం కలగకుండా చూడవలసిందిగా కోరటం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు ధూపాటి. రమణయ్య, బత్తుల సాయికుమార్, రవితేజ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు 20 లక్షలతో సీ సి రహదారుల నిర్మాణం

నిజాంపట్నం ,(జనం రిపోర్టర్) :రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రహదారులు అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని మాజీ సర్పంచ్ సొంటి రేణుక, శ్రీనివాస రావులు అన్నారు . గురువారం నిజాంపట్నం మండలం అడవులదీవి పంచాయతీలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సిసి రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామన్నారు. గ్రామాల అభివృద్ధికి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ పథకం ద్వారా ఎక్కువ పనులు చేయించుకుంటే మెటీరియల్ కాంపౌండ్ ద్వారా వచ్చే నగదుతో గ్రామంలో సిసి రహదారులు నిర్మాణం చేసుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ మెటీరియల్ కాంపౌండ్ నిధుల ద్వారా మంజూరైన 20 లక్షలతో సిసి రథాల నిర్మాణం రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖామాత్యులు అనగాని సత్య ప్రసాద్ సూచనల మేరకు శంకుస్థాపన చేయడం జరిగిందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అడవుల దీవి టిడిపి నాయకులు కూచిపూడి మోహన్ రావు, మోర్ల రాంప్రసాద్, కరిముల్లా, బెల్లంకొండ శ్రీనివాసరావు,

# సేవే మానవ ధర్మం స్వర్గీయ గాదె

## సతీష్ బాబు గారి 25వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం



పొదిలి(జనం రిపోర్టర్) :బాపట్ల జిల్లా రేపల్లెకు చెందిన హెూప్ ఫౌండేషన్ గౌరవ సభ్యులు శ్రీ గాదె విజయ్ కుమార్ గారు, వారి తమ్ముడు కీర్తిశేషులు స్వర్గీయ శ్రీ గాదె సతీష్ బాబు గారి25వ వర్ధంతిని పురస్కరించుకుని, మానవ సేవకు అంకితమైన కార్యాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా హెూప్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పొదిలి వదిలి పరిసర ప్రాంతాలలో తిరుగుతున్న అనాధలు, నిరుపేదలు, యాచకులకు ఉచిత భోజనాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమం ద్వారా మానవతా విలువలను మరింత బలోపేతం చేస్తూ, దివంగత గాదె సతీష్ బాబు గారి స్మరణను సార్థకతరం చేశారు.ఈ విధమైన కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. ఈ భోజనం అందుకున్న నిరుపేదలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్న సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ చేశారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# : తగ్గుతుందన్నారు.. కానీ ఏకంగా రూ.29,400 పెరిగిన పసిడి




సిటీ ఇంచార్జ్ అనిల్. కుమార్, హైదరాబాద్, ఏప్రిల్ 10 :(జనం రిపోర్టర్) :దేశంలో పసిడి ధరలు మరోసారి షాక్ ఇచ్చాయి. బంగారం ధర వరుసగా రెండోసారి గురువారం భారీగా పెరిగింది. ప్రధానంగా అమెరికా-చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా వీటి ధరలు పుంజుకున్నాయి. అమెరికా, చైనా దేశాలు ఒకదానిపై మరొకటి సుంకాలను ప్రకటిస్తున్న నేపథ్యంలోనే బంగారం ధరలు పెరగడం విశేషం. ఈ క్రమంలో ఏప్రిల్ 10, 2025న హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.2,940 పెరిగి, రూ.93,380కి చేరింది. అంటే 100 గ్రాములకు ఏకంగా రూ.29,400 పెరిగింది. మరోవైపు 22 క్యారెట్ల బంగారం ధర కూడా రూ.2,700 పెరిగింది, రూ.85,600కి చేరుకుంది. ఇక 18 క్యారెట్ల బంగారం ధర కూడా వరుసగా రూ.2,210 పెరిగి, ప్రస్తుతం రూ.70,040 స్థాయికి చేరుకుంది.

### కారణాలివేనా..

ఈ బంగారం ధరల పెరుగుదల ప్రధానంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల విషయంలో వెనక్కి తగ్గడం సహా యుద్ధ పరిస్థితులు, ఎకానమీ మీద ప్రభావం చూపించాయి. దీంతో పసిడికి జాతీయ డిమాండ్ కూడా పెరిగింది. ఇలాంటి అంశాలు మార్కెట్ పరిస్థితులను ప్రభావితం చేయడంతో బంగారం ధరలు పైపైకి చేరాయి. ఈ క్రమంలో గత వారం పడిపోయిన ధరలను మళ్లీ పుంజుకునేలా చేశాయి. దీంతో సామాన్యులు ఇప్పుడు పసిడి కొనుగోలు చేయాలంటే ఆలోచించే పరిస్థితి ఏర్పడింది.

### ఇంకా పెరుగుతాయా..

వాణిజ్య యుద్ధంతో పాటు, భవిష్యత్ ఆర్థిక సంక్షోభంపై అనిశ్చితి కూడా బంగారం ధరలను ప్రభావితం చేసింది. రిస్క్ సెంటిమెంట్లు అంటే ఆర్థిక పరిస్థితులపై అనిశ్చితి, ఇన్వెస్టర్లను బంగారం లాంటి సురక్షిత పెట్టుబడుల వైపు ఆకర్షిస్తోంది. వడ్డీ రేట్ల అంచనాలు తగ్గడం, ద్రవ్యోల్బణం వంటి అంశాలు కూడా బంగారం ధరలను ప్రభావితం చేశాయి. భవిష్యత్‌లో అమెరికా, చైనా మధ్య సుదీర్ఘ వాణిజ్య యుద్ధం కొనసాగితే, బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

### వెండి ధరలు కూడా...

హైదరాబాద్‌లో వెండి ధరలు కూడా ఈ రోజు భారీగా పెరిగాయి. వెండి ధర ఒక కిలోకు రూ.2,000 పెరిగి రూ.1,04,000 వద్ద ట్రేడవుతోంది. అలాగే, 100 గ్రాముల వెండి ధర రూ.200 పెరిగి రూ.10,400కి చేరుకుంది. ఇది బంగారం ధరల పెరుగుదలతోపాటు సమన్వయం అయ్యి, వెండి కూడా ఒక లాభం సాధించడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా బంగారం సురక్షితమైన పెట్టుబడిగా మారింది, అందుకే ఇన్వెస్టర్లు బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు..

# పౌష్టికాహార పక్షోత్సవాలు

రేపల్లె,(జనం రిపోర్టర్) :7 వ పౌష్టికాహారా పక్షోత్సవం ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ ఎం సుచిత్ర తెలియజేశారు గురువారంసిడిపిఓ మాట్లాడుతూమొదటి 1000 రోజుల ( గర్భస్థ దశ నుండి 2 సంవత్సరాల వరకు )సంరక్షణ పై శ్రద్ధ వహించుట గురుంచి ఈ రోజు బేతపూడి సెక్టార్ పరిధిలోని, బేతపూడి-2 అంగన్వాడీ సెంటర్ నందు గల గర్భవతులు, బాలింతలు, 2 సంవత్సరముల లోపు పిల్లల గృహాలను సందర్శించి వారు తీసుకోవల్సిన ఆహారం, వ్యక్తిగత శుభ్రత, వ్యాధి నిరోధక టీకాలు, మొదలగువాటి గురుంచి వివరంగా చెప్పటం ఈ కార్యక్రమంలో సూపర్ వైసర్ వెంకటరత్నం అంగన్వాడీ కార్యకర్త దుర్గ పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ గవర్నర్ ఆమోదం



సిటీ ఇంచార్జ్ అనిల్. కుమార్, హైదరాబాద్, ఏప్రిల్ 10 (జనం రిపోర్టర్) :తెలంగాణ రాష్ట్రం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఎస్సీల్లోని 59 ఉపకులాల్ని మూడు గ్రూపులుగా విభజించి, 15శాతం రిజర్వేషన్లు కల్పించేలా రూపొందించిన ఈ బిల్లుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలోనే గెజిట్ రానుంది. దీంతో ఇకపై విడుదలయ్యే అన్ని ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు, విద్యా సంస్థల ప్రవేశాల్లో వర్గీకరణ అమలు కానుంది. కాగా ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా మాదిగలు పోరాడుతున్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలి....

## సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్ డిమాండ్....



రామగుండం: (జనం రిపోర్టర్) :రామగుండం: ఏప్రిల్ 10. రాష్ట్రంలో అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ ఒక ప్రకటన లో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన లబ్ధిదారులు గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు జారీ కాక అధిక ధరలు వెచ్చించి, నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసి అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లబ్ది దారులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని మీ సేవ ద్వారా దరఖాస్తు లు స్వీకరించారని, కానీ అధికారంలో ఉన్నంత కాలం ఒక్క లబ్ది దారునికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. 2023 లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం వల్ల ప్రజలు బిఆర్ఎస్ ను ఓడించారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం కూడా కొత్త రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి మరల మీ సేవ ద్వారా లబ్దిదారుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారని, పదిహేను నెలలు గడిచినా ఇంత వరకు లబ్ది దారులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని ఆయన అన్నారు. రేషన్ కార్డులు జారీ కాక లబ్దిదారులు అనేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, కనుక రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేసి లబ్దిదారుల కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# చంద్రబాబు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు..




సిటీ ఇంచార్జ్ అనిల్. కుమార్, హైదరాబాద్, ఏప్రిల్ 10 :(జనం రిపోర్టర్) :యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారని అన్నారు.

### చంద్రబాబు ఒక బ్రాండ్...

ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని, హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచుకుంటారని, అలాగే ఇవాళ తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ 'యంగ్ ఇండియా' మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని అన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు.

### దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీ..

ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని, ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి%ౕ% ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని.. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని.. సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీస్ స్కూల్‌కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం రూ. 100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని.. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## పెంచిన అధిక ధరలను వెంటనే తగ్గించాలి



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిరసన కార్యక్రమం జరిగింది కార్యక్రమం లో మండల కార్యదర్శి కామ్రేడ్ గుమ్మడి రాజుల రాములు పాల్గొని మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల పై మోపిన పెట్రోల్ మరియు గ్యాస్ అధిక ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేసారు ఒక వైపు ప్రజలు ఇప్పటికే అనేక రకాల ధరలు పెరిగి జీవన వ్యవస్థ దెబ్బతినగా మళ్ళీ ఇప్పుడు పెట్రోల్,గ్యాస్ రూపంలో సామాన్య ప్రజల నడ్డి వీరిచే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఆలాగే దేశంలో బీజేపీ ప్రభుత్వం ఆధాని,అంబానీ లాంటి పెద్ద వ్యక్తులకు కొమ్ము కాస్తు నిరుపేదల జీవన విధానంను ఆగమ్యాగోచారం చేస్తున్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే పెంచిన అధిక ధరలను రద్దు చెయ్యాలి లేని పక్షంల్లో రాబోయే రోజుల్లో ప్రభుత్వం కుతగినగుణపాఠం ప్రజలు చెపుతారు అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జూకంటి పద్మ,ఈర్ల సురేందర్,లింగయ్య, ఆనందం,రాజేష్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల దొంగలను అరెస్టు చేసిన పోలీసులు

### 25 లక్షల రూపాయల విలువ కలిగిన 36 ద్విచక్ర వాహనాలను స్వాధీనం



రేపల్లె ,(జనం రిపోర్టర్) :ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడే అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసిన బాపట్ల జిల్లా పోలీసులులిరూ.25,00,000/- విలువ గల 36 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులుబాపట్ల, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం, కర్నూలు, కృష్ణ జిల్లాలతోపాటు తెలంగాణా రాష్ట్రంలో 17 కేసులు ఉన్నాయిద్విచక్ర వాహన దొంగతనాలకు పాల్పడే ముఠాను అరెస్ట్ చేసి భారీ సంఖ్యలో వాహనాలను స్వాధీనం చేసుకున్న రేపల్లె సబ్ డివిజన్ పోలీస్ అధికారులు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్



దూడి ఐపీఎస్కేసు వివరాలను వెల్లడించిన రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావుబాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ ఆదేశాలతో బాపట్ల జిల్లా పోలీసులు అంతర్రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడే ముఠాను చాకచక్యంగా అరెస్టు చేసినారు. వారి నుండి 25 లక్షల విలువగల 36 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ద్విచక్ర వాహనాల దొంగతనం కేసుల వివరాలను గురువారం రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు భట్టిప్రోలు పోలీస్ స్టేషన్లో విలేకరులకు వివరించారు.

**ముద్దాయిల వివరాలు:**

తెనాలికి చెందిన ఉత్త రాజశేఖర్ కుమారుడు పుట్ట శివశంకర్కనకాల గ్రామానికి చెందిన పీట శ్రీనివాసరావు కుమారుడు పేట నాగబాబు. ఐలవరం గ్రామానికి చెందిన దీపాల విజయ్ కుమార్ కుమారుడు దీపాలు తేజ వెంకట శివ నాగ ఈ ముగ్గురు వద్ద నుండి 25 లక్షల రూపాయలు విలువ కలిగిన 36 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలియజేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్) :హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాసం నందు పుణ్య దంపతులు వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు కేఆర్ మల్లీశ్వరి నాగరాజు 37వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసే కార్యక్రమంలో పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ రావుఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ నాయకులు,యూత్ నాయకులు వ్యక్తిగత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేడు జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు మండల యువజన మంగళ నాయకులు అందరూ హాజరు కావాలి..!!

### నవాబుపేట అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఆనందం..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ (జనం రిపోర్టర్) : నవాబుపేట్ మండల పరిధిలోని బస్టాండ్ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల యువజన సంఘాల నాయకులు అందరూ హాజరై జయంతి ఉత్సవాలను ఘనంగా జరపాలని నవాబుపేట అంబేద్కర్ యువజన అధ్యక్షులు ఆనందం, ఉపాధ్యక్షులు బేగా రీ శివరాజ్, మండల కోశాధికారి నింగి జానీ జయంతి ఉత్సవాలను ఘనంగా జరపాలని వారు పేర్కొన్నారు. అధ్యక్షుడు ఆనందం మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి యువజన సంఘాల నాయకులు జ్యోతిరావు పూలే జన్మదిన శుభ సందర్భంగా పూలమనేని ఘనంగా నిర్వహించాలని అన్నారు.198వ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు నవపేట్ మండలంలో మండల్ అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో రేపు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మహాత్మ జ్యోతిరావు పూలే పుష్పాలంకరణ జరుగుతుంది కనుక మండలంలోని వివిధ సంఘాలు పూలే అభిమానులంతా పత్రిక మిత్రులు



ప్రజాప్రతినిధులు అందరూ సకాలంలో హాజరు కాగలరు ఇట్లు అంబేద్కర్ యువజన సంఘం నవాబుపేట మండలం

## దాహం తీర్చండి ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించాన తాండ మహిళలు





గుడిబండ జనం రిపోర్టర్ :మండలలోని జమ్మలబండ పంచాయతీ పరిధిలోని బూదిపల్లి తండా దాదాపు 28 కుటుంబాలు నివసిస్తున్నారు కొన్ని ప్రభుత్వాలు మారిన తాగునీటి సమస్య పరిష్కారం కాలేదు శ్రీరామరెడ్డి వాటర్ అందినప్పుడు ఊపిరిపించుకుంటారు లేనప్పుడు దాహం దాహం అని కొట్టుకుంటారు.ఈ సంఘటన భూదిపల్లి తండా గ్రామస్తులు అనుభవిస్తున్నారు గురువారం ఉదయాన్నే ఏడు గంటలకు అమరాపురం మెయిన్ రోడ్డుపైన మహిళలు ఖాళీ బిందెలతో బేటాయించారు అనంతరం రాకపోకలకు వాహనాలకు ఇబ్బందికరంగా మారింది వెంటనే మాజీ సర్పంచ్ శ్రీనాథ్ మూర్తి మరియు బూదిపల్లి,జయరామప్ప,వారితో పాటు స్థానిక నాయకుడు గోపాల్ నాయక్ విషయం తెలుసుకొని రోడ్డుపై కేటాయించిన మహిళలతో కలిసి మాట్లాడి ఉన్నత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తాగునీరు సమస్య పరిష్కరించే విధంగా రెండు మూడు రోజుల్లో భూదిపల్లి తాండ గ్రామానికి తాగునీరు అందే విధంగా మహిళలకు భరోసా ఇచ్చారు ఈ క్రమంలో మహిళలు విరమించుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు అమృత భాయ్,సునీత భాయ్,గీతాబాయి,రేణుక భాయ్,లక్ష్మీదేవి, రత్న భాయ్,తదితరులు పాల్గొన్నారు

## ఎర్రగట్టుగుట్ట ఆంజనేయ స్వామి టెంపుల్ లో ప్రత్యేక పూజలు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : వర్ధన్నపేట అభివృద్ధి ప్రదాత పెద్దలు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మల్లీశ్వరి 37 వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఎర్రగట్టుగుట్ట ఆంజనేయస్వామి టెంపుల్ లో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కానిపర్తి కిరణ్ ఒకటవ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ అనిల్ మరియు మాజీ జెడ్పిటిసి వింజమూరు వెంకటేశ్వర్లు,మాజీ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, పోతురాజు ప్రభాకర్, ఎర్రగట్టుగుట్ట చైర్మన్ ఆరెల్లి వెంకట స్వామి గౌడ్,మాజీ ఉపసర్పంచ్ బల్సుకురు శ్రీనివాస్,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్,పాక్స్ చైర్మన్ చల్ల గోపాల్ రెడ్డి, మూల తిరుపతి, మూల నర్సోత్తమ్ రెడ్డి, దేవస్థానం ధర్మకర్తలు కనపర్తి రాజు, కొండమీది సంతోష్,పెద్దమ్మ సురేష్,పెద్దమ్మ నరసింహ రాముల,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ళ మధు, జను రమేష్, జరిగే రాజు, ఒకటవ డివిజన్ అధ్యక్షులు చిర్ర నరేష్ గౌడ్,మట్టెడ భరత్, మట్టెడ శ్రీరామ్,డబ్బా శ్రీను, కిరణ్ మరియు మండల సీనియర్ నాయకులు పిఎస్-ఎస్ చైర్మన్లు డైరెక్టర్లు తదితరులు పాల్గొనడం జరిగింది

## తూర్పు గుంటూరు సి నాడ్ నూతన అధ్యక్షులుగా కనపర్తి ఆశీర్వాదం





పొన్నూరు: ( జనం రిపోర్టర్ ) : ఏ ఈ ఎల్ సి తూర్పు గుంటూరు సి నాడ్ నూతన అధ్యక్షులుగా తూర్పు గుంటూరు సి నాడ్ బిషప్ రైట్ రెవరెండ్ కనపర్తి ఆశీర్వాదం ఎన్నికయ్యారు. ఏ ఈ ఎల్ సి మోడరేటర్ బిషప్ మోస్ట్ రెవరెండ్ చింతల ఏలియా ఆధ్వర్యంలో తూర్పు గుంటూరు సీనాడ్ ఎన్ ఎన్ సి చైర్మన్ గురిందపల్లి సురేష్ బాబు సమక్షంలో గురువారం పొన్నూరు మండలం గోల్లమూడి పాడు గ్రామంలోని పరిశుద్ధ పేతురు లూథరన్ దేవాలయంలోఎన్నిక నిర్వహించారు. 235 మంది ప్రతినిధులు ఉన్న తూర్పు గుంటూరు సినాడ్ లొ 135 మంది ప్రతినిధులు పాల్గొని తూర్పు గుంటూరు సి నాడ్ అధ్యక్షులుగా రైట్ రెవరెండ్ కనపర్తి ఆశీర్వాదమును అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఎన్నిక ప్రక్రియలో ఏ ఈ ఎల్ సి సీనియర్ కౌన్సిల్ మెంబర్ పొందుగల జయరాజు, జెట్టి శ్యాంసుందర్, బేతాళ భూషణం పాల్గొన్నారు. సినాడ్ వైస్ ప్రెసిడెంట్ గా రెవరెండ్ డాక్టర్ చింత యేసు రత్నం ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించారు.

## రామగిరి ఎస్సై సుధాకర్ పరిటాల సునీతమ్మ ఏజెంట్లాగా వ్యవహరిస్తున్న తీరును వ్యతిరేకిస్తున్న జిల్లాఎస్సీ సెల్



మడకశిర ( జనం రిపోర్టర్ ) : రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ ఒక పోలీస్ అధికారిగా కాకుండా కేవలం పరిటాల కుటుంబీకులకు చెప్పిన విధంగా విధులు నిర్వహిస్తున్నట్లు యావత్ ప్రజానీకానికి స్పష్టంగా కనిపిస్తుంది. మీరు ఒక బీసీ బిడ్డగా బాధ్యత ఇతమైన అధికారిగా బీసీలకు ఎస్సీ ఎస్టీ మరియు బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు రక్షణ కల్పించాల్సింది పోయి కేవలం ఒక వర్గానికే మీరు పని చేస్తున్నటువంటి తీరును మేము తీవ్రంగా ఖండిస్తున్నాం మీరు మాట్లాడేటటువంటి తీరు చూస్తే ఒక మాజీ ముఖ్యమంత్రి పట్టుకొని ఎవడో వాడు వీడు అని ఏక వచన పదజాలంతో మాట్లాడడం మీ స్థాయికి తగదు గతంలో కూడా ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుడ్డలు ఊడదీసి కొట్టిస్తా తోలు తీస్తా ఖబర్దార్ ఇలా అనేకమైనటువంటి మాటలు మాట్లాడినారు ప్రస్తుత మంత్రివర్యులు అచ్చం నాయుడు అయితే ఏకంగా పోలీసులు పందికొక్కుల తినడానికి వచ్చారా ఇక్కడికి అని పోలీస్ వ్యవస్థనే హేళన చేసి మాట్లాడినటువంటి సందర్భంలో మీరు ఆరోజు నోరు మెదపలేదు.ప్రజలు వివిధ రూపాల్లో చెల్లించిన పన్నుతో జీతాలు తీసుకుంటున్నారు అలాంటి సమయంలో పార్టీలకతీతంగావిధులు నిర్వహిస్తూ చట్టాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత పోలీసులపై ఉందన్నడంలో ఎలాంటి సందేశం లేదు నీతి నిజాయితీతో పని చేసే పోలీస్ అధికారులకు ఎప్పటికీ ప్రజల్లో మంచి అధికారిగా గుర్తింపు గౌరవం ఉంటుంది కేవలం తెలుగుదేశం పార్టీ పెద్దల మెప్పు పొందడానికి ఇలా మీరు చేస్తున్నటువంటి తీరును వైయస్సార్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాంని అన్నారు

## మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి



నిజాం పట్నం ( జనం రిపోర్టర్ ) : కొణిదెల మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని బాపట్ల జిల్లా, రేపల్లె నియోజకవర్గంలోని నిజాంపట్నం మండలం ఆముదా లపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న గ్రామ దేవత దేశమ్మ తల్లి గుడిలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, కొండెపు ఓం ప్రకాష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్ లో జరిగిన ప్రమాదం నుండి త్వరగా కోలుకోవాలని కొండేపు ఓం ప్రకాష్ యాదవ్ వారి గ్రామదేవత శ్రీ దేశమతల్లికి101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు, జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ చేస్తున్న విలువలతో కూడిన నిస్వార్థ ప్రజాసేవకు మా గ్రామ దేవత దేశమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని నిరూపితమైనదని హర్షం వ్యక్తం చేశారు. ఆ చిన్నపిల్లవాడు మార్క్ శంకర్ పై దేశమ్మతల్లి కరుణా కటాక్షాలు మెండుగా ఉండాలని దేశమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆపదలో ఉన్న వారిని కరుణించి కాపాడే మా ఇలవేల్పు దేశమ్మ తల్లి అని గతంలో ఎన్నోసార్లు ఎందరో ప్రాణాలో కాపాడి చుట్టుపక్కల అన్ని గ్రామస్తుల మన్నలను పొందిన మా ఇలవేల్పు మేము నమ్ముకున్న మా దేవత దేశమ్మ కరుణ కృపా కటాక్షములు ఆ చిన్నపిల్లడి పై ఎల్లవేళలా ఉంటాయని మనస్ఫూర్తిగా ఆ తల్లిని ప్రార్థిస్తున్నాము. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామస్తులు విరివిగా పాల్గొన్నారు.

## మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నార్సింగ్ ( జనం రిపోర్టర్ ) : హైదారాబాద్ మంచిరేవులలో నూతనంగా నిర్మించిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి గారు, ఐటి శాఖ మరియు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి దుద్ధిల్ల శ్రీధర్ బాబు గారు, తెలంగాణ రాష్ట్ర




చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గారు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారితో కలిసి పాల్గొన్న చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య" గారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రికవరీ ఏజెంట్లు చట్టబద్ధంగా వ్యవహరించాలి ఫిర్యాదులు వస్తే చట్టపరమైన చర్యలు ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులను హెచ్చరించిన డిఎస్పి



రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : ఫైనాన్స్ కంపెనీలలో పని చేస్తున్న రికవరీ ఏజెంట్లు రుణ గ్రహీతల పట్ల మర్యాదగా వ్యవహరించాలని రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు సూచించారు. రికవరీ సమయంలో కస్టమర్ల పట్ల దురుసగా వ్యవహరించినట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈనెల 8వ తేదీన భట్టిప్రోలు మండలం కోటిపల్లి, చెన్నకేశవ కాలనీకి చెందిన బాణావతుల పార్వతి అనే మహిళ ఫైనాన్స్ కంపెనీ వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకొని మరణించిన నేపథ్యంలో ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హౌసింగ్ బ్యాంక్, మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రికవరీ ఏజెంట్లు వ్యవహరించాలని తెలిపారు. రికవరీ ప్రక్రియ ప్రారంభించే ముందు, రుణ బకాయి గురించి స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. కస్టమర్ చెల్లింపులు నిర్దేశిత సమయానికి చేయకపోతే, మొదటిగా సున్నితమైన రిమైండర్లు పంపాలని తెలిపారు. తదుపరి దశలో, ఫోన్ కాల్స్, వ్యక్తిగత సమావేశాల ద్వారా సంప్రదించాలన్నారు. అప్పటికి చెల్లించకపోతే చట్టపరమైన నోటీసులు పంపడం ద్వారా రికవరీ ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. ఫైనాన్స్ కంపెనీలు రికవరీ ఏజెంట్లను నియమించే ముందు, వారికి సరైన శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఎన్ హెచ్ బి మార్గదర్శకాలకు అనుగుణంగా, రికవరీ ఏజెంట్లు చట్టబద్ధంగా, నైతికంగా ప్రవర్తించేందుకు శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. రికవరీ ఏజెంట్లు క్రమశిక్షణతో మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. బెదిరింపులకు, వేధింపులు, అనుచిత ప్రవర్తనకు పాల్పడకూడదని హెచ్చరించారు. కస్టమర్ల గోప్యతను కాపాడి, వారి వ్యక్తిగత సమాచారాన్ని రహస్యంగా ఉంచాలన్నారు. రికవరీ కోసం కస్టమర్లను సంప్రదించే సమయాలు ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల మధ్య ఉండాలన్నారు. కస్టమర్ అనుమతితో మాత్రమే ఇతర సమయాలలో వారి కోరినచోట సంప్రదింపులు జరపాలన్నారు. కంపెనీ ప్రతినిధులు రికవరీ ఏజెంట్లకు నిర్దేశించే లక్ష్యాలు, ప్రోత్సాహకాలు, వారు అనుచిత పద్ధతులను అనుసరించకుండా ఉండేలా చూడాలన్నారు. అధిక లక్ష్యాలు, ప్రోత్సాహకాలు, బెదిరింపులు, అనైతిక పద్ధతులను ప్రోత్సహించటం చట్టరీత్యా నేరమన్నారు. రికవరీ ప్రక్రియలో చట్టబద్ధమైన నైతిక పద్ధతులను మాత్రమే అనుసరించేల ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. కస్టమర్ల హక్కులను గౌరవించేలా వ్యవహరించాలని తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో పట్టణ సీఐ మల్లికార్జున రావు, వివిధ ఫైనాన్స్ సంస్థలకు చెందిన ప్రతినిధులు పరికారి ఏజెంట్లు పాల్గొన్నారు.

# నార్పలలో కొనసాగుతున్న పోషణ పక్వాడ కార్యక్రమం



నార్పల(జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని చింతవనం – 2 అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు మూడవ రోజైన గురువారం పోషణ పక్వాడ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునాలిని తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళ గర్భవతిగా ఉన్నప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, అలాగే కాన్పు తర్వాత కూడా బాలింతకు ఎటువంటి పోషణ అవసరం తదితర అంశాల గురించి క్షుణ్ణంగా వివరించారు. మామూలుగా ఒక స్త్రీ తీసుకునే ఆహారం కన్నా అదనపు ఆహారం బాలింతలకు అవసరమని, బాలింత తీసుకునే పోషకాహారం పై బిడ్డ పోషణ కూడా ఆధారపడి ఉంటుందని తెలిపారు. మూఢనమ్మకాలు వదిలి సరైన పోషకాహారం తీసుకుంటూ బిడ్డ పోషణ పై కూడా శ్రద్ధ తీసుకోవాలని, బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టాలని, తేనే, గ్లూకోజ్ నీళ్లు, గ్రైప్ వాటర్ లాంటిది పట్టించకూడదని, తల్లిపాలల్లో 90% నీరే ఉంటుంది కనుక వారికి నీటితో అవసరం లేదని తెలుపుతూ బిడ్డకు ఆరు నెలలు నిండిన తర్వాత అదనపు ఆహారం అవసరం కనుక జారుగా ఉండే ద్రవ పదార్థాలు మరియు అన్ని రకాల రుచులు కలిగి వైవిధ్యమైన ఆహారం వారికి అందిస్తూ తల్లిపాలు కొనసాగించాలని సూపర్వైజర్ సునాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త లక్ష్మి, సహాయకురాలు ప్రమీల, మరియు తల్లులు, గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి భారీ హెచ్చరిక..... భయభ్రాంతులకు గురవుతున్న రామగుండం నియోజకవర్గం ప్రజలు....



రామగుండం:జనం(జనం రిపోర్టర్) : తెలంగాణకు భూకంప హెచ్చరిక భయాందోళనకు గురిచేస్తోంది. రామగుండంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూకంప తీవ్రత గట్టిగా ఉంటుందని చెబుతున్నారు. ఆ భూకంప తీవ్రత హైదరాబాద్, అలాగే అమరావతి వరకు కూడా ఉంటుందని అంటున్నారు. తెలంగాణకు భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎర్త్క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ అనే సంస్థ స్పష్టం చేసింది. తమ పరిశోధనల ఆధారంగా తెలంగాణలో రామగుండం సమీపంలో భారీ భూకంపం సంభవించి అవకాశం ఉందని.. ఆ ప్రకంపనలు హైదరాబాద్, వరంగల్, అమరావతి వరకు చేరే అవకాశం ఉందని అందులో పేర్కొంది.అయితే ఎర్త్క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ సంస్థ భూకంపం సూచనలను ఎవరూ కూడా ధృవీకరించని పరిస్థితి. ప్రభుత్వ వర్గాలు గానీ, శాస్త్రీయ సంస్థలు ఎవరూ ధృవీకరించడం లేదు. భూకంపాలను కచ్చితంగా ముందస్తుగా అంచనా వేయడం ప్రస్తుతం శాస్త్రీయంగా సాధ్యం కాదని, ఇలాంటి సూచనలు తరచుగా నిర్ధారణకు నోచుకోవని అధికారులు చెబుతున్న మాట. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పెసిఫిక్ జోన్ రెండు, మూడులో ఉన్నాయి. ఇవి తక్కువ నుంచి మోస్తారు భూకంప ప్రమాదాన్ని మాత్రమే సూచిస్తాయి. గతంలో ఈ ప్రాంతంలో కొన్ని చిన్న చిన్న భూకంపాలు సంభవించాయి. అవి ఏమాత్రం నష్టం కలిగించలేదు.రామగుండం పరిసర ప్రాంతాల్లో భారీ భూకంపం సంభవించే అవకాశం ఉందని అధికారిక సమాచారం. అయితే భూకంపాల విషయంలో అప్రమత్తంగా ఉండటం మంచిదే. కానీ నిర్ధారణలేని సమాచారంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఐఎండీకి సంబంధించిన అధికారులు చెబుతున్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో గతంలో చిన్న నుంచి మోస్తారు తీవ్రత గల భూకంపాలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఎర్త్క్వేక్ వెబ్ సైట్ మాత్రం రామగుండం సమీపంలో భూకంప ప్రమాదం వచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతోంది.ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల్లో భూకంపాల రికార్డు కూడా పెద్దగా లేదు. కొద్ది సందర్భాల్లో స్వల్ప భూకంపాలు ప్రజలను భయాందోళనకు గురిచేశాయి. 1969 ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రాంతంలో 5.1 తీవ్రత గల భూకంపం వచ్చింది. అది అప్పట్లో రాష్ట్రాన్ని బాగా ఊపేసిందని చెప్పొచ్చు. ఆ తరువాత 1998లో తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లా 4.5 తీవ్రతతో ప్రకంపనలు నమోదు అయ్యాయి. అలాగే హైదరాబాద్‌లో 1984, 1999, 2013లో చిన్న భూకంపాలు మాత్రమే సంభవించగా... ప్రజలు ఒక్కసారిగా భయపడిపోయారు. కానీ ఎలాంటి ఆస్తి నష్టం కూడా సంభవించలేదు. అలాగే శ్రీశైలం డ్యాం పరిసరాల్లో కొన్ని సందర్భాల్లో భూమి కంపించినట్లు రికార్డు అయ్యాయి. అయితే భూకంపాల రాకను కచ్చితంగా అంచనాలు వేయడం ఇప్పటికీ శాస్త్రీయంగా సాధ్యం కాదు కాబట్టి భద్రతా చర్యలు తీసుకోవడం మంచిది. తెలుగు రాష్ట్రాల్లో భారీ భూకంపాలు సంభవించనప్పటికీ ప్రకృతి ఎప్పుడు ఎలా ఉంటుందో చెప్పడం కష్టం కాబట్టి అప్రమత్తంగా ఉండటం మంచిదన్నది అధికారుల మాట.ఏది ఏమైనా రాబోయే సంఘటన ను రామగుండం గోదావరిఖని ప్రజలను ప్రయాభ్రాంతులకు గురిచేస్తుంది.

# మేకకు హెర్నియా ఆపరేషన్ విజయవంతం




నార్పల (జనం రిపోర్టర్) : మండల కేంద్రానికి చెందిన ఎం. రామాంజనేయులు అనే మేకల కాపరి యొక్క మేకకు కొన్ని రోజుల కిందట అనుకోని సంఘటన వలన ఉదర కుహర కండరం తెగిపోయి, లోపల కడుపులోనున్న పేగులు ఆ తెగిన కండరంలో నుండి చర్మం కిందికి జారడం ప్రారంభించాయి. కానీ రోజు రోజుకు ఎక్కువ పరిమాణంలో పేగులు కిందికి జారడం వలన, ఉదర భాగంలో చర్మం కింద పెద్ద గడ్డ లాగా కనిపిస్తూ ఉంది. అనుమానం చెందిన వెంటనే మేకల కాపరి ఎం రామాంజనేయులు ప్రాంతీయ పశు వైద్యశాల శింగనమలకు తీసుకుని వచ్చి దీనికి గల కారణం ఏమిటని పశు వైద్యాధికారిని తెలుపమని కోరగా, డాక్టర్ పద్మనాభం పరీక్షించి, ఉదర కండరం తెగిపోవడం వలన అందులో నుండి లోపల ప్రేగులు కిందికి జారీ చర్మం కింద ఇలా గడ్డలాగా తయారవుతుందని, ఆపరేషన్ ద్వారా దీన్ని సరి చేయవచ్చని, దీన్ని హెర్నియా అని పిలుస్తారు అని చెప్పారు. ఆపరేషన్ నిర్వహించవలసినదిగా తన అంగీకారాన్ని తెలపడంతో వెంటనే పశు వైద్యాధికారి పద్మనాభం శస్త్ర చికిత్స నిర్వహించి చర్మం కింద జారిన పేగులను అన్నిటిని ఉదర కుహరమునందు యధా స్థానంలో పెట్టి ఆ తెగిన ఉదర కండరాలను ఫిగర్ అఫ్ ఎయిట్ కుట్లు వేసి మూసివేయడం జరిగినది.అనంతరము మేకకు కావలసిన ఫ్లూయిడ్స్, యాంటీబయాటిక్స్, అనాలజేసిక్స్, మరియు యాంటీ హిస్టమిన్స్ ఇచ్చి పంపడమైనది. రెండు వారాలు జాగ్రత్తగా చూసుకొనవలసిందిగా పశు వైద్యాధికారి మేక యజమానికి తెలియజేసారు. 45 రోజుల క్రిందట ఇదే మేకకే కాలు విరగడం వలన కట్టు కట్టడం విశేషం. కాలు అతుక్కుని ఇప్పుడిప్పుడే బాగా నడవగలుగుతోందని, ఈ శస్త్ర చికిత్స నిర్వహించడంలో రజియా బేగం, నారాయణస్వామి, చంద్రశేఖర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు 20 లక్షలతో సీ సి రహదారుల నిర్మాణం



నిజాం పట్నం, (జనం రిపోర్టర్) : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రహదారులు అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని మాజీ సర్పంచ్ సొంటి రేణుక, శ్రీనివాస రావులు అన్నారు . గురువారం నిజాంపట్నం మండలం అడవులదీవి పంచాయతీలో ఎంజీఎన్ఆర్ఇజీఎస్ నిధులతో సిసి రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామన్నారు. గ్రామాల అభివృద్ధికి ఎంజీఎన్ఆర్ఇజీఎస్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ పథకం ద్వారా ఎక్కువ పనులు చేయించుకుంటే మెటీరియల్ కాంపౌండ్ ద్వారా వచ్చే నగదుతో గ్రామంలో సిసి రహదారులు నిర్మాణం చేసుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఎంజీఎన్ఆర్ఇజీఎస్ మెటీరియల్ కాంపౌండ్ నిధుల ద్వారా మంజూరైన 20 లక్షలతో సిసి రథాల నిర్మాణం రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖామాత్యులు అనగాని సత్య ప్రసాద్ సూచనల మేరకు శంకుస్థాపన చేయడం జరిగిందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అడవుల దీవి టిడిపి నాయకులు కూచిపూడి మోహన్ రావు, మోర్ల రాంప్రసాద్, కరిముల్లా, బెల్లంకొండ శ్రీనివాసరావు,

# మెరుగైన వైద్యం అందించండి.....



రామగుండం:(జనం రిపోర్టర్) : రామగుండం:ఏప్రిల్ 10. రామగుండం నియోజకవర్గం గోదావరిఖని 49వ. డివిజన్ ప్రెసిడెంట్ రియాజ్ అత్తమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స కోసం వెళ్లగా, మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత ఆసుపత్రి యజమాని అని అడిగి తెలుసుకుని, ఈ విషయం పట్ల ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పూర్తి స్థాయిలో వైద్యం అందించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సంబంధిత నిమ్స్ హాస్పిటల్ యజమాన్యాన్ని అని చెప్పడం జరిగింది. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఎన్ టి సి పొందడానికి దరఖాస్తుల ఆహ్వానం

నిజాంపట్నం (జనం రిపోర్టర్) : ప్రభుత్వ ఐటిఐ నిజాంపట్నం గుర్తింపు పొందిన ప్రభుత్వం ప్రవేట్ సంస్థలలో పని చేస్తే మూడేళ్ల అనుభవం కలిసిన అభివృద్ధిలు ఐటిఐ తో సమాన అర్హత కలిగిన నేషనల్ ట్రేడ్ సబ్ టికెట్ యన్.టి.సి పొందటానికి దరఖాస్తులు సేవాకరిస్తున్నారు ఈనెల 12 లో గా దరఖాస్తు చేసుకోవాలని సంచాలకులు ఉపాధి శిక్షణ శాఖ విజయవాడ వారు ఆదేశాలు జారీ చేశారు. ఈ నిమిత్తం 21 వ సంవత్సరం పూర్త అయినటువంటి రాతలైన అభివృద్ధిలు జిల్లాలో ఏదైనా ప్రభుత్వం ఐటిఐ లో దరఖాస్తులు చేసుకోవాలని బాపట్ల జిల్లా కమిషనర్ ఎస్ సుధాకర్ బాబు గారు తెలియజేయడమైనది

# పల్లెకు పోదాం కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి..





నార్పల(జనం రిపోర్టర్) : భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు పల్లెకు పోదాం కార్యక్రమం లో భాగంగా పప్పూరు, సోదనపల్లి, గుంజెపల్లి లో అంగన్వాడీ కేంద్రాలు, సచివాలయాలు, పాఠశాలలు మరియు వెటర్నరీ హాస్పిటల్ ను సందర్శిచడం జరిగింది. అంగన్వాడీ కేంద్రం లో పిల్లలకి సమృద్ధిగా పోషకాలు అందిస్తున్నారా లేదా అని ఆరా తీయడం జరిగింది. సచివాలయం లో అర్హులయిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా వివరాలు తీసుకున్నారు.. అలాగే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల ఇళ్ళకి వెళ్లి నరేంద్ర మోదీ , ప్రవేశ పెట్టిన ప్రతి పథకం గురించి తెలియచేయడం జరిగింది.

# ఈనెల 11 నుండి 14 వరకు పూలే ,అంబేద్కర్ జయంతోత్సవాలు.



పొన్నూరు(జనం రిపోర్టర్) : ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి లను జయంతోత్సవాలుగా జరుపుకోవాలని పొన్నూరు పట్టణం న్యాయవాది గుమస్తాల అధ్యక్షుడు బిళ్ళ హేమంత్, ప్రజా కళాకారులు గంట రాజేందర్ కుమార్, గుంపుల చిట్టిబాబు గురువారం మీడియాకు తెలిపారు. 11 తేదీ నుండి 14వ తేదీ వరకు ఆ మహనీయుల్ని స్మరించుకుంటూ దేశంలోని అణగారిన వర్గాల ప్రజలు జయంతోత్సవాలు జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు. దళిత ,పీడిత అణగారిన వర్గాల కోసం పూలే ,అంబేద్కర్ చేసిన త్యాగాలకు గుర్తుగా జయంతోత్సవాలు జరుపుకోవాలని కోరారు. వాడవాడల జరిగే జయంతోత్సవాలు అగ్రవర్ణాల చెంపపెట్టుగా ఉండాలని వారు ఆకాంక్షించారు. పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల వారు 11 వ తారీకు నుండి 14 వ తారీకు వాడవాడల్లో మహనీయుల్ని స్మరించుకుంటూ జయంతోత్సవాలను జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు. 11 వ తారీకు మామిళ్ళపల్లి బస్టాండ్ వద్ద ఉన్న పూలే , అంబేద్కర్ విగ్రహాల వద్ద జరుగు కార్యక్రమంలో పాల్గొని పూలే, అంబేద్కర్ కు నివాళులర్పించాలని పిలుపునిచ్చారు.

# మానవసేవే మాధవసేవ లో ముందున్న శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్






నార్పల(జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన వైద్య పరీక్షలకు గురువారం హాజరైన గర్భిణీ స్త్రీలకు శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ బొందలవాడ శివక్రిష్ణచౌదరి ఆధ్వర్యంలో ఉచిత భోజన సదుపాయం కల్పించడం జరిగింది. భోజన సదుపాయం కల్పించిన శివ కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మెల్లెంపుటి శివకృష్ణ చౌదరికి గర్భిణీ మహిళలు ధన్యవాదాలు తెలుపుతూ ఆయురారోగ్యాలతో సుఖంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రమేష్, సూరి, రవిచంద్ర, నాగరాజు, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు..!!






వికారాబాద్ జిల్లా ప్రతినిధి :(జనం రిపోర్టర్) : జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఈ రోజు జిల్లా బిడీ టీం మరియు డాగ్ స్క్వాడ్ అధికారులు వికారాబాద్ పట్టణంలోని ముఖ్య ప్రాంతమైన రైల్వే స్టేషన్, బస్ స్టాండ్స్ మరియు మార్కెట్లలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యం ప్రజల భద్రతను కాపాడడం, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువుల గుర్తింపు, నేరచర్యలకు అడ్డుకట్ట వేయడం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించడం అని తెలిపారు. అంతేకాకుండా, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల అక్రమ రవాణాను అడ్డుకోవడం కూడా ఈ తనిఖీల ప్రధాన భాగంగా పేర్కొన్నారు.తనిఖీల సమయంలో అధికారులు ప్రజలతో మమేకమై, చట్టబద్ధంగా, మర్యాదపూర్వకంగా తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు గమనించినా లేదా శాంతి భద్రతల విషయంలో సందేహాలు ఉన్నా, వెంటనే డైల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ ప్రజలకు తెలియజేసినారు.

# శ్రీ కోదండ రామాలయం వద్ద భారీ అన్నసమారాధన



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్) : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక కమ్మరి పేట శ్రీ కోదండ రామాలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు, ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం మలిరెడ్డి గోవింద్ ఆర్థిక సాయంతో భారీ అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు నుదిటిపై తిలకం పెట్టి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమణి,గొల్లపూడి పెద్దిరాజు,జెట్టి మధు శేఖర్,చెక్కా లోవరాజు,బివిఎస్ఎన్ గుప్తా,బాబు స్థానిక ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

# దోమల మందు స్ప్రేయింగ్ పై అవగాహన సదస్సు



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్) : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అధ్వర్యంలో గురువారం ఎంపీడీఓ ఆఫీస్ ఆవరణలో ఎంపీడీఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు అధ్యక్షతన మలేరియా వ్యాధి నిర్ములనలో భాగంగా ఎసిఎం5(ఆల్ఫా సైపర్ మెత్రిన్ ) అనే దోమల మందు( స్ప్రెయింగ్ )పిచికారీ గురించి స్ప్రేయింగ్ సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వటం జరిగిందని మలేరియా అధికారి చీడిపల్లి ప్రసాద్ తెలిపారు ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మందు ఎలా వాడాలి,ఎంత మందు కలపాలి,ఎలా పిచికారీ చేయాలి,ఎక్కడ పిచికారీ చేయాలి అనే విషయాల గూర్చి ఈ సమావేశంలో ఆయన తెలియజేశారు ఈకార్యక్రమంలో మలేరియా టెక్నికల్ సూపెర్వైసర్ పల్లాల సోమరాజు మాట్లాడుతూ దోమల మందు పిచికారీ జరిగే గ్రామాలలో అందరూ పాల్గొనే విధంగా చూడాలని ఎంపీడీఓని, ఐసీడీస్ సీడీపీఓని, ఎంఇఓలను కోరారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎల్ యాదగిరేశ్వరావు,సీడీపీఓ దయమని, ఎంఇఓ సూరరెడ్డి,సిహెచ్ఓ పద్మావతి,హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్,ఎం ఎల్ హెచ్ పిలు, మూడు పీహెచ్ ల హెల్త్ అసిస్టెంట్లు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## సైబర్ నేరాలపైన వచ్చిన ఫిర్యాదులపైన వెంటనే కేసులు నమోదు చేసి భాధితులకు న్యాయం చేయాలి

### పోలీస్ అధికారులు కేసులలో కన్విక్షన్ శాతాన్ని పెంచాలి

### : జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో నమోదైన ముఖ్యమైన కేసుల పురోగతి, విచారణ స్థితి, న్యాయపరమైన అంశాలు, మరియు నేరాల నివారణ చర్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "నేరాలపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా,



న్యాయస్థానాలలో దృఢమైన సాక్ష్యాధారాలను సమర్పించడం ద్వారా కేసులలో కన్విక్షన్ శాతాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. ప్రతి కేసును ప్రాధాన్యతతో పరిశీలించి, ఛార్జ్‌షీట్లను సకాలంలో దాఖలు చేయాలి. అలాగే, సాంకేతిక ఆధారాలను సమకూర్చడం, ఫోరెన్సిక్ సహాయాన్ని వినియోగించడం, ప్రత్యక్ష సాక్షులను సమర్థవంతంగా న్యాయస్థానాలలో ప్రవేశపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలి," అని తెలిపారు. అలాగే, దొంగతనాల కేసులను త్వరితగతిన ఛేదించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జిల్లాలో దొంగతనాలు మరియు ఇతర నేరాలు జరగకుండా నిరోధించేందుకు సీసీటీవీల ఏర్పాటు ప్రాధాన్యతను ప్రజలకు అవగాహన చేయాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఎన్ బి డబ్ల్యూ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అలాగే సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, సైబర్ క్రైమ్ పైన వచ్చిన ఫిర్యాదులపైన వెంటనే కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలనీ పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పరిగి, వికారాబాద్, తాండూరు, జి సి ఆర్ పి డి.ఎస్.పి లు, ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు, ఎస్ హెచ్ ఓ లు, అరె సై లు తదితర అధికారులు పాల్గొన్నారు

## విద్యుత్ కాంతులు లేక స్వామి వారు వెలవెల..



పొన్నూరు ( జనం రిపోర్టర్):గుంటూరు జిల్లా పొన్నూరు మండలం తాళ్లపాలెం శివారు దండమూడి రహదారులో స్వయం భూ లింగం శివాలయంలో విద్యుత్ లైట్లు వెలగక భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వారం రోజుల నుండి శివాలయం లోపల ప్రాంగణంలో లైట్లు వెలగక స్వామివారికి సాయంత్రం పూజా వేళ దీపాలు వెలగక ఇబ్బందులకు గురవుతున్నామని అర్చకు లు తెలిపారు. దేవస్థానం కు సంబంధించిన అధికారి పట్టి పట్టనట్లు వ్యవహరించటంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. ప్రతినిత్యం భక్తులు వెళ్లి పూజలు, నైవేద్యాలు సమర్పించుకునే పవిత్ర సంగమేశ్వర స్వామి దేవాలయంలో విద్యుత్ దీపాలు వెలగక అవస్థలు పడుతున్నామని తెలిపారు. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని భక్తులతో పాటు గ్రామ ప్రజలు కోరారు.

## పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలి.




మొగల్తూరు, ఏప్రిల్10 జనం రిపోర్టర్: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలని కోరుతూ గురువారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక గాంధీబొమ్మల సెంటర్ లో ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా ఉ పాధ్యక్షుడు తెలగంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రాత్రికి రాత్రే ప్రభుత్వం గ్యాస్ బండకు రూ.50లు, పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ.2లు చప్పున పెంచి పెనుభారం మోపిందన్నారు. పెంచిన వంట గ్యాస్ ధరను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో సిఐటియు నాయకులు యడ్ల చిట్టిబాబు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, జట్టు కార్మికులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా పాతపూచిరాల రహదారి పరిహారం అందిస్తారా, రహదారి పోస్తారా



వేలేరుపాడు ( జనం రిపోర్టర్): వేలేరుపాడు మండలంలోని పాతపూచిరాలకు వెళ్లే రహదారి గత పది సంవత్సరాలనుండి అస్తవ్యస్తంగా మారి కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోతున్నారు,పాతపూచిరాల నుండి రహదారి వేలేరుపాడు మండల కేంద్రానికి రెండు కిలోమీటర్లు దూరం



విస్తరించి ఉంది, మండల కేంద్రానికి రావాలంటే నరక ప్రాయంగా ఉందని గ్రామస్తులు చెప్తున్నారు, వృద్ధులు, వికలాంగులు, గర్భిణీ స్త్రీలు ఐతే అంబులెన్సు రావాలన్నా ఈ దారిలో కష్టంగా మారిందని వాపోతున్నారు, సుమారు ఇరవై సంవత్సరాల క్రితం తెలుగుదేశం ప్రభుత్వంలో తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా ఉండగా ఆయన హయాంలో ఈ యొక్క రహదారి పూర్తి చేశారని, మధ్యలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్తులు తెలిపారు, అప్పటి నుండి ఇప్పటి వరకు ఎవరు పట్టించుకోలేదని, తమ గ్రామాన్ని పోలవరం ముంపులో లేదని నలభై ఐదవ కాంటూరులో చేర్చారని కాబట్టి మా యొక్క గ్రామానికి రహదారి అయినా ప్రభుత్వం మంజూరు చేయాలని లేని యెడల పరిహారం ఐనా ఆరునెలల్లోగా అందించి కాలనీలలోకి పంపించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు ప్రభుత్వాన్ని,ఇప్పుడు వచ్చిన కూటమి ప్రభుత్వం స్పందించి తమ గ్రామం యొక్క సమస్యను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు.

## అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించండి



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 10 జనం రిపోర్టర్ : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అంబేద్కర్ యువజన సంఘ నాయకులు మండల ఎంపీడీఓ చంద్రశేఖర్ ని కలిసి ఏప్రిల్ 14న రాబోవు అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అధికారికంగా ఘనంగా నిర్వహించాలని వినతిపత్రం అందజేశారు. ప్రతిగ్రామంలో ఉత్సవాలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించేలా గ్రామఅధికారులకు ఉత్తర్వులు జారీచేయాలని కోరుతూ ప్రతి గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహాలకు కలర్ వేయించి,జయంతి రోజున జరిగే ఖర్చులు గ్రామ సంఘాల ద్వారా కాకుండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా చూడాలని ఎంపీడీఓ ని కోరారు. దీనిపై ఎంపిడిఓ సానుకూలంగా స్పందించి మండలంలోని అన్ని గ్రామాలలో అవసరమైన విగ్రహాలకు కలర్లు వేయించి అధికారికంగానే అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించేలా అధికారులకు ఆదేశాలు జారీచేస్తానని హామీ ఇచ్చినట్లు అంబేద్కర్ సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శేఖర్ రుద్ర, ప్రధాన కార్యదర్శి ఆనంద్, మాలసంఘం మండల అధ్యక్షులు కారం ఇంద్రయ్య, ఉపాధ్యక్షుడు రవి, జాయింట్ సెక్రెటరీ వినోద్, దశరథం, నారాయణ, అజిత్, నగేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ తాసిల్దార్ కార్యాలయం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..!!

### తాసిల్దార్ కార్యాలయంలో విద్యుత్తు మరమ్మత్తులతో పాటు ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్): గురువారం తహసిల్దార్ కార్యాలయాన్ని, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. తహసీల్దార్ కార్యాలయంలోనిర్వహిస్తున్న ఫైల్స్, రికార్డు గదిని కలెక్టర్ పరిశీలించారు. పహానీల స్కానింగ్ ప్రక్రియ పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న ఫర్నిచర్ ఇతర సామాగ్రిని తొలగించవలసిందిగా తహసిల్దార్ కు కలెక్టర్ సూచించారు. కార్యాలయంలో అవసరాల మేరకు ఫ్యాన్లు సమకూర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో దివ్యాంగుల ఉపాధి నిమిత్తం ఏర్పాటుచేసిన స్టాల్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించే సదరం క్యాంప్ ను కలెక్టర్ పరిశీలించి కావలసిన సౌకర్యాలను సమకూర్చుకోవాలని డిఆర్డిఓ శ్రీనివాసు కు కలెక్టర్ సూచించారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ లు ఉన్నారు.

## మెట్ పల్లి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ ఎన్నిక -అధ్యక్షులుగా మీర్జా అజిజుల్లా బేగ్



మెట్ పల్లి, ఏప్రిల్ 10 జనం రిపోర్టర్ : జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని మహాలక్ష్మి దేవాలయం వద్ద ఉన్న ఫంక్షన్ హాల్ లో ఎలక్ట్రిషన్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఎలక్షన్ అధికారి తరి రాజశేఖర్ అధ్యక్షతన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు జరిగాయి. ఫలితాల్లో భాగంగా అధ్యక్షులుగా మీర్జా అజిజుల్లా బేగ్ (తోఫిక్), ఉపాధ్యక్షులుగా సంగర్తి రవి, కార్యదర్శిగా ఎండి వాజిద్, సహాయ కార్యదర్శిగా నేరెళ్ల నరేష్, క్యాషియర్ గా సయ్యద్ అబిద్, సలహాదారులుగా కాదాసు శ్రీనివాస్, ఎండి కాసిం, మరియు కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని, అభివృద్ధి దిశగా తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## రేపల్లెలో వైసిపి నేతల ఫిర్యాదు



రేపల్లె ( జనం రిపోర్టర్): వైసీపీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సీఎం శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి సతీమణి వైయస్ భారతి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రేపల్లె నియోజకవర్గం వైసీపీ పార్టీ నేతలు కోరారు. ఈ మేరకు రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్లో వైసీపీ నేతలు ఫిర్యాదు చేశారు కిరణ్ వెనుక అసలు ఎవరున్నారో పూర్తిగా దర్యాప్తు జరిపి బాధ్యులపై వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొని పోలీసు వారికి లేఖను అందజెశారు ఈ కార్యక్రమంలో శ్రీ చిత్రాల ఓబేదు , కరేటి శేషగిరి రావు , మరియు చిమాట బాలాజీ సముద్రాల ప్రభుకిరణ్ షేక్ ఖుద్దుస్ , డాక్టర్ అతిక్ , అలా రాజ్ పాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## గర్భవతులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్య అధికారికి సూచించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : దారూర్ ( జనం రిపోర్టర్):గురువారం దారూర్ మండలం, నాగసముందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ గావించారు. ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరీక్షలు నిర్వహించాలని అదేవిధంగా వారికి కావాల్సిన ఐరన్, క్యాల్షియం, విటమిన్ మందులను అందిస్తూ వాటిని తప్పనిసరి వాడే విధంగా వారిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ వైద్య అధికారి డాక్టర్ మాధవిలతకు సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో కావలసిన అవసరాలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకునేందుకు ఫ్యాన్లు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లను ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



## మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శికి ఘనంగా సన్మానం



మెట్ పల్లి, ఏప్రిల్ 10 జనం రిపోర్టర్ : సోమవారం జరిగిన మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతన అధ్యక్షులుగా కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పసునూరి శ్రీనివాస్ లు విజయం సాధించినందున ఇబ్రహీంపట్నంలో కంతి మోహన్ రెడ్డి మిత్ర బృందం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నిర్వాహకులు కంతి మోహన్ రెడ్డి, పసునూరి శ్రీవాస్ కి శాలువాలు కప్పి పూలమాలతో సత్కరించారు. పటాకులు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కంతి మోహన్ రెడ్డి,పసునూరి శ్రీనివాస్ లు అడ్వకేట్ గా మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించి అభినందించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ సన్మానం నా బాధ్యతలను మరింత పెంచిందని అందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన కార్యక్రమంకో మోహన్ రెడ్డి మిత్రబృందం సభ్యులు మరియు గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ లతో ప్రత్యేకంగా సమావేశం లోన్స్ తీసుకున్న వాళ్ళను వేదింపులకు గురి చేకూడదు

### బాపట్ల పట్టణ పరిసర ప్రాంతాలలోని మైక్రో ఫైనాన్స్, ఫైనాన్స్ వ్యాపారాల నిర్వాహుకులు, ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించిన బాపట్ల పోలీసులు



బాపట్ల జిల్లా:-( జనం రిపోర్టర్):జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ చుట్టుపక్కల గ్రామాలలోని ప్రైవేట్ బ్యాంక్ లు, మైక్రో ఫైనాన్స్, ఫైనాన్స్ వ్యాపార నిర్వాహుకులతో బాపట్ల పట్టణ, రూరల్, రూరల్ సర్కిల్ సిఐ లు రాంబాబు, శ్రీనివాసరావు, హరికృష్ణలు గురువారం స్థానిక డిఎస్పీ కార్యాలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. బాపట్ల పట్టణ పరిసర ప్రాంతాలలోని ప్రైవేట్ బ్యాంక్ ల మేనేజర్ లు, మైక్రో ఫైనాన్స్, ఫైనాన్స్ వ్యాపారాల నిర్వాహుకులు, ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ లతో సమావేశం నిర్వహించి ఫైనాన్స్ వసూళ్ల పేరుతో లోన్స్ తీసుకున్న వాళ్ళను వేదింపులకు గురి చేకూడదని తెలిపారు. రుణగ్రహీతలు తీసుకున్న లోన్స్ సకాలంలో చెల్లించక పోతే నిబంధనల మేరకు వ్యవహరించాలని సూచించారు. ఇటీవల పలు ఫైనాన్స్ కంపెనీ ఏజెంట్లు పై పలు ఆరోపణలు వస్తున్నందున, ఫైనాన్స్ కంపెనీ ఉద్యోగులు తప్పకుండా చట్ట బద్దముగా కంపెనీ నిబంధనలను పాటించాలన్నారు. రుణగ్రహీతలను ఎలాంటి వేదింపులకు గురి చేయరాదన్నారు. కంపెనీ ద్వారా లీగల్ గా నోటీసుల అందజేసి కోర్టు జారీచేసే ఆదేశాల మేరకు నడుచుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్దముగా ప్రవర్తించి రుణగ్రహీతలను ఇబ్బందులకు గురిచేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 2024-25 రబి సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్):గురు వారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు ఐ కె పి, పి ఎ సి ఎస్, మెప్మా, డి సి ఎం ఎస్, సి ఇ ఓ లు, ఎ పి ఎం లు, సిసి, ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్ లకు సన్నాహక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సి ఎం ఆర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈ నెల 15 నుండి ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని, వరి కొనుగోళ్ళ పై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. రబీ వరి కొనుగోలు ప్రణాళిక ప్రకారం ముందస్తు చర్యలు తీసుకోవాలని, మిల్లులకు తేమ లేకుండ నాణ్యమైన వరి ధాన్యాన్ని తరలించే విధంగా రైతులు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరి పై ఉందని అన్నారు. జిల్లా లో 128 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని , 11 కేంద్రాలు సన్నాలు , 117 దొడ్డు రకాలు కొనుగోలు కు సిద్దంగా ఉండాలన్నారు. సుమారుగా ,90,000 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం వరి ,10 ,000 మెట్రిక్ టన్నుల సన్న రకం వరి వస్తుందని ,ఏప్రిల్ చివరి వారము వరకు వరి ధాన్యం వచ్చే సూచనలు ఉన్నందున ముందస్తుగానే సెంటర్లు ఓపెన్ చేస్తునట్లు తెలిపారు. ఐ కే పి సెంటర్ల కు మొదటి ప్రాదాన్యత ఇవ్వడం జరిగితుందని, ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ధరలు, తేమశాతం తదితర వివరాలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం దగ్గర క్లీనింగ్ మిషన్, తేమ శాతం కొలిచే పరికరాలు, త్రాగునీరు ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు. గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొత్త గ న్నిబ్యాగులు పాత గన్ని బ్యాగులు వేరువేరుగా ఉంచాలి టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు , తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని, రైతులు వారి ఆధార్ కార్డును నమోదు చేయాలన్నారు. చెక్ పోస్ట్ ల దగ్గర రెవిన్యూ, పోలీస్, సివిల్ సప్లై సిబ్బంది ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రణాళిక ప్రకారం టోకెన్లు ఇచ్చి సెంటర్ లకు ధాన్యం వచ్చే విదంగా చూడాలని రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా వరి కొనుగోలు జరగాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు . గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, మిగతా బ్యాగులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రవాణా విషయంలో రైతులు నష్టపోకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు పాడే అందజేయాలన్నారు. ఈ సమావేశంలో డి. యస్.ఓ మోహన్ బాబు , డి. యం. సివిల్ సప్లై వెంకటేశ్వర్లు , డి ఆర్ డి ఏ శ్రీనివాస్. డిసిఎంఎస్ . శ్యామ్ రెడ్డి. నాగార్జున తో పాటు తదితరులు పాల్గొన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com